# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :104 సోమవారం 02-03-2026 పేజీలు : 12 వెల : 2/-






2లో

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ

- అమెరికా ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మృతి
- ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అలిరెజా అరాఫీ నియామకం
- పరిపాలన కోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు
- గార్డియన్ కౌన్సిల్ సభ్యుడిగా అరాఫీకి ఉన్నత అనుభవం



2లో

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం...

- అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు



మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గంటల వ్యవధిలోనే తన ప్రతాపాన్ని చూపించింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4' పేరుతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై విరుచుకుపడింది. శత్రువులకు నరకం అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా బేస్‌లే లక్ష్యంగా.. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ఐదో దశ దాడులను ముమ్మరం చేసింది. కువైట్‌లోని అబ్దుల్లా ముబారక్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ నావల్ బేస్‌పై 4 బాలిస్టిక్ క్షిపణులు, 12 డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో బేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ధ్వంసమైందని, పలువురు అమెరికన్ సైనికులు మరణించారని సమాచారం. అటు హిందూ మహాసముద్రంలోనూ ఇరాన్ అలజడి సృష్టించింది. అమెరికా నౌకలకు ఇంధనం సరఫరా చేస్తున్న కంబాట్ సపోర్ట్ షిప్‌పై 'ఖద్ర 380' క్షిపణులతో దాడి చేసింది.

మరోవైపు, దుబాయ్‌లోని జెబెల్ అలీ యాంకరేజ్‌లో అమెరికాకు ఆయుధాలు చేరవేస్తున్న నౌకపై కూడా డ్రోన్ దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రతకు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అంతకుముందు పామ్ ఐలాండ్, బుర్జ్ అల్ అరబ్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. పర్షియన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా బేస్‌లపై కూడా ఇరాన్ ఎయిర్ ఫోర్స్ బాంబుల వర్షం కురిపించింది. తమ నాయకుడి మరణానికి ప్రతీకారంగా 'చరిత్రలోనే అత్యంత భయంకరమైన అఫెన్సివ్ ఆపరేషన్' చేపడతామని ఐఆర్ జీసీ హెచ్చరించింది. "శత్రువులకు నరక ద్వారాలు తెరిచి ఉంచుతాం.. ఇమామ్ హంతకులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని టెలిగ్రామ్ వేదికగా ఇరాన్ సైన్యం ప్రకటించింది. అమెరికా మిత్రదేశాలైన యూఏఈ, కతార్‌లలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ఆయా దేశాలు ఆందోళన చెందుతున్నాయి. శత్రువులకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్ స్పందించారు. తక్షణమే హింసను ఆపాలని, లేదంటే ప్రపంచ భద్రతకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. అటు రష్యా, యూరోపియన్ యూనియన్ కూడా ఇరు పక్షాలు సంయమనం

మిగతా 2లో



## మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు... తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

- గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన
- ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు
- బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న

గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు.

ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలు, భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పౌరులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు

మిగతా 2లో

## దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ: సీఎం చంద్రబాబు

- విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన



అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ

మిగతా 2లో




## ఇరాన్ ప్రతీకార దాడులతో భయం గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!


- ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తతలతో టెల్ అవీవ్‌లో భయానక పరిస్థితులు
- సైరన్ల మోత, పేలుళ్ల శబ్దాలతో బంకర్లలో తలదాచుకున్న జనం
- దాడుల ధాటికి దెబ్బతిన్న భవనాలు, రోడ్లపై చెల్లాచెదురుగా అద్దాలు

2లో

## దుబాయ్‌లో పీవీ సింధుకు భయానక అనుభవం..



భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు దుబాయ్‌లో ఓ ఊహించని, భయానక అనుభవం ఎదురైంది. ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేం దుకు వెళుతున్న సమయంలో దుబాయ్ విమానాశ్రయంలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని సింధు స్వయంగా ఓ వీడియో ద్వారా వెల్లడించారు. బెంగళూరు నుంచి బర్మింగ్ హామ్ వెళ్లే క్రమంలో ఆమె దుబాయ్‌లో ఆగారు. అయితే, ఆమె ప్రయాణిస్తున్న విమానం దుబాయ్‌లో ల్యాండ్ అయిన కొద్దిసేపటికే అక్కడి గగనతలాన్ని మూసివేశారు. ఆ తర్వాతి కొన్ని గంటలు చాలా ఉద్రిక్తంగా గడిచాయని ఆమె తెలిపారు. గగనతలంలో విమానాలను అడ్డగిస్తున్న శబ్దాలు వినిపించాయని, తాము ఉన్న ప్రదేశానికి చాలా సమీపంలోనే ఓ పెద్ద పేలుడు సంభవించిందని ఆమె వివరించారు. "మీ అందరితో ఒక చిన్న అప్‌డేట్ పంచుకోవాలనుకుంటున్నాను. ఈ క్లిష్ట సమయంలో మా గురించి ఆరా తీస్తూ, బాగోగులు విచారిస్తున్న ప్రతి ఒక్కరికీ ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేను పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకుంటూ నివసించే బెంగళూరు నుంచి, ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్‌లో పోటీ పడటానికి యూకేలోని బర్మింగ్‌హామ్‌కు ప్రయాణిస్తున్నాను.



2లో

## ఇరాన్ యుద్ధంలో 'హైదరాబాదీ'ల విలవిల.. టెన్షన్ లో 900 మంది విద్యార్థులు

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం...

# అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు

పాటించాలని కోరాయి. ఏది ఏమైనా ఖమేనీ మరణం తర్వాత మధ్యప్రాచ్యంలో పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది.ద

ఇరాన్ అత్యున్నత అధికార కేంద్రం 'పాశ్చర్ స్ట్రీట్' లోని సుప్రీం లీడర్ నివాసం అత్యంత పటిష్ఠమైన భద్రతకు మారుపేరు. అణుదాడులను కూడా తట్టుకునేలా నిర్మించిన ఆ కోటను బద్దలుకొట్టడానికి అమెరికా, ఇజ్రాయెల్ అత్యంత సంక్లిష్టమైన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ని అమలు చేశాయి. ఈ దాడి ఎలా జరిగిందనే అంశం ఇప్పుడు అంతర్జాతీయ రక్షణ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది.

వ్యూహం – 1: పగటి పూట దాడులతో విస్మయం

సాధారణంగా ఏ దేశమైనా వైమానిక దాడులను శత్రువు అప్రమత్తంగా లేని అర్ధరాత్రి వేళల్లో చేపడుతుంది. కానీ, ఈసారి అమెరికా–ఇజ్రాయెల్ వ్యూహకర్తలు దీనికి భిన్నంగా పగటిపూట దాడులు ప్రారంభించారు. ఇరాన్ అధికారులు కార్యాలయాల్లో సమావేశమై ఉండే సమయాన్ని ఎంచుకుని, వారు ఊహించని విధంగా విరుచుకుపడ్డారు.

వ్యూహం – 2: భూమి, ఆకాశం, సముద్రం.. ముప్పేట దాడి

టెహ్రాన్ నగరాన్ని మూడు వైపుల నుంచి చుట్టుముట్టేలా ఈ ఆపరేషన్ ప్లాన్ చేశారు. పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న అమెరికా యుద్ధ నౌకలు, జలంతర్గాముల నుంచి వేలాది కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల 'టోమాహాక్' క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించారు.



అమెరికాకు చెందిన ఎఫ్–35 స్టీల్త్ ఫైటర్లు, బి–2 బాంబర్లు రాడార్లకు చిక్కకుండా ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించి 'పిన్ పాయింట్' బాంబు దాడులు చేశాయి. సరిహద్దు దేశాల నుంచి హైమార్స్ రాకెట్ సిస్టమ్స్ ద్వారా ఖచ్చితమైన లక్ష్యాలపై దాడులు జరిగాయి.

వ్యూహం – 3: సరికొత్త 'లుకాస్' డ్రోన్ల వినియోగం

ఈ ఆపరేషన్‌లో అతిపెద్ద హైలైట్.. లో కాస్ట్ అన్ మ్యాన్డ్ కాంబాట్ అటాక్ సిస్టం(లుకాస్) డ్రోన్లు. అమెరికా సైన్యం తొలిసారిగా ఈ కమికేజ్ (సూసైడ్) డ్రోన్లను భారీ స్థాయిలో వాడింది. ఇరాన్ సొంతంగా తయారు చేసుకునే షాహెద్ డ్రోన్ల తరహాలో ఉండే ఈ డ్రోన్లు గుంపులుగా వచ్చి ఇరాన్ రక్షణ వ్యవస్థలైన ఎస్–300 క్షిపణులను ఏమార్చి, ఖమేనీ నివాసాన్ని నేరుగా తాకాయి. శాటిలైట్ చిత్రాల ప్రకారం.. కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆ ప్రాంతమంతా శిథిలాల కుప్పగా మారిపోయింది. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిన తర్వాతే ఈ దాడులు జరగడం విశేషం.

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ: సీఎం చంద్రబాబు

ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషయల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూ–గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కొత్త పెళ్లికూతురు రష్మికకు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన సీఎం





### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నటి రష్మిక

### తమ వివాహ రిసెప్షన్ కు రావాలని ఆహ్వానం

సీఎం అర్ధాంగి గీత, వారి కుమార్తె నైమిషతో సరదాగా గడిపిన వైనం రేవంత్ ఫ్యామిలీతో గడపడం చాలా సంతోషంగా ఉందన్న బ్యూటీ ఆ గిఫ్ట్‌ను స్పెషల్ అకేషన్‌లోనే ధరిస్తానని రష్మిక ప్రామిస్

కొత్త పెళ్లికూతురు రష్మిక మందన్న తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు వేసిన రష్మిక, సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎం కుటుంబ సభ్యులతో ఆమె కాసేపు ఆప్యాయంగా గడిపారు. తమ వివాహ రిసెప్షన్ కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన అర్ధాంగి గీత, ఆయన కుమార్తె నైమిషలను కలవడం చాలా సంతోషంగా ఉందని రష్మిక పేర్కొన్నారు. వారితో గడిపిన సమయం, జరిపిన సంభాషణలు చాలా మధురంగా సాగాయని తెలిపారు. ఈ కలయికలో సీఎం అర్ధాంగి గీత, రష్మికకు ఒక ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఆ గిఫ్ట్ పట్ల మురిసిపోయిన రష్మిక, ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."గీత గారు ఇచ్చిన బహుమతి చాలా అందంగా ఉంది. దీన్ని నేను కచ్చితంగా ఏదైనా అత్యంత ప్రత్యేకమైన సందర్భంలో ధరిస్తాను" అని రష్మిక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబంతో రష్మిక దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్ దేవరకొండను పెళ్లాడిన తర్వాత రష్మిక సీఎం కుటుంబాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.


# ఖమేనీ హత్య హేయమైన చర్య: ప్రియాంక గాంధీ

### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ

### ప్రజాస్వామ్య దేశాల తీరు హేయమంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం

### మహాత్మా గాంధీ సూక్తులను గుర్తు చేస్తూ శాంతి ఆవశ్యకతపై ట్వీట్

### గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించాలని మోదీకి డిమాండ్



వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆమె ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది యుద్ధం కాదని, శాంతి అని ఆమె స్పష్టం చేశారు."కన్నుకు కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది" అన్న మహాత్మా గాంధీ మాటలను ప్రియాంక ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకునే వారు, ఒక సార్వభౌమ దేశాధినేతను ఇలా లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం, వేలాది మంది అమాయకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దీనికి వారు ఏ కారణం చెప్పినా సమర్థనీయం కాదన్నారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ ఘర్షణలోకి లాగబడటం విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆమె పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడిన మన ప్రధాని మోదీ, కనీసం ఇప్పుడైనా యుద్ధ ప్రభావిత దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు.మరోవైపు, ఖమేనీ హత్య తర్వాత పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో బహ్రెయిన్, కువైట్, దుబాయ్, దోహా, రియాద్ నగరాల్లో పేలుళ్లు వినిపించాయి. యూఏఈ తన గగనతలాన్ని మూసివేయడంతో, అనేక మంది భారతీయులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని భారత్ అడ్వైజరీలు జారీ చేసింది.

## మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

## తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

రాష్ట్ర యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు అక్కడి ఎంబసీలతో టచ్‌లో ఉండాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, బహ్రెయిన్‌లోని తెలుగువారి భద్రతపై ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆరా తీశారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో ఆందోళన నెలకొంది. అక్కడ సుమారు 50 వేల మంది ఏపీ వాసులు ఉపాధి పొందుతుండగా, వారిలో అయ్యన్న సొంత నియోజకవర్గమైన నర్సీపట్నం వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ క్రమంలో అక్కడి తెలుగువారితో ఫోన్‌లో మాట్లాడిన స్పీకర్.. ధైర్యంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు.ఆపద సమయంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ ద్వారా సాయం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయ్యన్న తెలిపారు. పరిస్థితి విషమిస్తే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో మాట్లాడి.. తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు.ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది.అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో ఆ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన వారసుడిగా అయతొల్లా అలిరెజా అరాఫీని ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆదివారం నియమించింది. టెహ్రాన్‌లోని నివాసంపై అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించినట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామిక్ విప్లవ నేత ఖొమేనీ మరణం తర్వాత, 1989 నుంచి ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా కొనసాగుతూ వచ్చారు.ఖమేనీ మరణం తర్వాత దేశ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, జ్యుడీషియరీ చీఫ్ గులాంహొస్సేన్ మొహసెని ఎజెయి, గార్డియన్ కౌన్సిల్ జ్యూరిస్ట్ ఉంటారని 'ఐఆర్ఎన్ఏ' (ఐఆర్ఎన్ఏ) వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, 88 మంది సభ్యులున్న అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ తదుపరి పూర్తిస్థాయి సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ఈ కౌన్సిల్ బాధ్యతలు నిర్వహిస్తుంది.రష్యన్ మీడియా సంస్థ 'ఆర్టీ' (ఆర్టీ) కథనం ప్రకారం.. 1959లో ఇరాన్‌లోని మేబోద్‌లో జన్మించిన అయతొల్లా అరాఫీ, షియా మతగురువుగా, ఇస్లామిక్ న్యాయనిపుణుడిగా పేరు పొందారు. 2016 నుంచి ఇరాన్ ఇస్లామిక్ సెమినరీస్ మేనేజ్‌మెంట్ సెంటర్ హెడ్‌గా, ప్రఖ్యాత కోమ్ సెమినరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశ చట్టాలను, ఎన్నికలను పర్యవేక్షించే శక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్‌లో కూడా ఆయన సభ్యుడిగా ఉన్నారు. గతంలో 2008 నుంచి 2018 వరకు అల్–ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కూడా అరాఫీ పనిచేశారు.

## ఇరాన్ యుద్ధంలో 'హైదరాబాదీ'ల విలవిల.. టెన్షన్ లో 900 మంది విద్యార్థులు

పశ్చిమ ఆసియాలో రేగుతున్న యుద్ధ జ్వాలలు హైదరాబాద్‌లోని వందలాది కుటుంబాల్లో భయాందోళనలు రేకెత్తించాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడుల నేపథ్యంలో అక్కడ చదువుకుంటున్న హైదరాబాద్‌కు చెందిన సుమారు 900 మంది విద్యార్థులు ఇప్పుడు ప్రాణభయంతో వణికిపోతున్నారు. ప్రధానంగా టెహ్రాన్, కుమ్ వంటి నగరాల్లో ఎంబీబీఎస్, ఇతర ఉన్నత చదువుల కోసం వెళ్ళిన విద్యార్థులు యుద్ధం మధ్యలో చిక్కుకుపోయారు.హైదరాబాద్‌లోని పాతబస్తీ, టోలీచౌకి, నాంపల్లి వంటి ప్రాంతాల నుంచి వెళ్ళిన విద్యార్థుల ఆచూకీ తెలియక వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యుద్ధం కారణంగా ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేయడంతో పాటు మొబైల్ నెట్‌వర్క్‌పై కూడా ఆంక్షలు విధించింది. దీంతో గత 24 గంటలుగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అందుబాటులోకి రాలేకపోతున్నారు. "మా పిల్లల ఫోన్లు కలవడం లేదు.. వాళ్ళు ఎక్కడ ఉన్నారో, ఎలా ఉన్నారో తెలియక ఆందోళన చెందుతున్నాం" అంటూ పలువురు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.విద్యార్థులే కాకుండా, ఇంజనీర్లు, వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం వెళ్ళిన వారు కలిపి మొత్తం తెలంగాణ నుంచి సుమారు 2 వేల మంది ఇరాన్‌లో ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారే. సాధారణంగా హైదరాబాద్ నుంచి ఇరాన్ దేశానికి రాకపోకలు ఎక్కువగా ఉంటాయి, కానీ ప్రస్తుత యుద్ధ వాతావరణం ఈ సంబంధాలను అతలాకుతలం చేసింది.

భారత రాయబార కార్యాలయం ఇప్పటికే ఒక అడ్వైజరీ జారీ చేస్తూ.. భారతీయులందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అనవసరంగా బయటకు రావద్దని సూచించింది. తెలంగాణ ప్రభుత్వం కూడా విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటూ, చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

## ఇరాన్ ప్రతీకార దాడులతో భయం గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!

### ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తతలతో టెల్ అవీవ్‌లో భయానక పరిస్థితులు

### సైరన్ల మోత, పేలుళ్ల శబ్దాలతో బంకర్లలో తలదాచుకున్న జనం

### దాడుల ధాటికి దెబ్బతిన్న భవనాలు, రోడ్లపై చెల్లాచెదురుగా అద్దాలు

### ఆస్తి నష్టం జరిగినా ప్రాణాలతో బయటపడ్డామని స్థానికుల ఊపిరి

### యుద్ధం ఆగాలని, శాంతి నెలకొనాలని కోరుకుంటున్న పౌరులు

ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో ఇజ్రాయెల్ వాణిజ్య రాజధాని టెల్ అవీవ్‌లో భయానక వాతావరణం నెలకొంది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న దాడులు నివాస ప్రాంతాలను తాకడంతో సామాన్య పౌరులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. నిన్న రాత్రి అకస్మాత్తుగా మోగిన వైమానిక దాడుల సైరన్లు, పేలుళ్ల శబ్దాలతో జనం బెంబేలెత్తిపోయారు. ప్రాణభయంతో ఇళ్లలోని సేఫ్ రూమ్‌లు, అండర్ గ్రౌండ్ బంకర్ల వైపు పరుగులు తీశారు.ఆ భయానక రాత్రి గురించి ఓ స్థానికుడు వివరిస్తూ.. "సైరన్ల శబ్దాలు వినగానే వెంటనే బంకర్లలోకి వెళ్లేంత సమయం మాకు దొరికింది. భారీ శబ్దాలు, పేలుళ్లు వినిపించడంతో మేం షెల్టర్‌లోనే ఉండిపోయాం. పగలు, రాత్రి మొత్తం అక్కడే గడిపాం" అని తెలిపారు. మరోవైపు అపార్ట్‌మెంట్‌లోని సేఫ్ రూమ్‌లో తలదాచుకున్న మరో వ్యక్తి మాట్లాడుతూ.. "భారీ శబ్దాలు వినిపించాయి. ఇప్పుడు బయటకు వచ్చి చూస్తే అంతా ధ్వంసమై కనిపించింది. అద్దాలు పగిలిపోయి, శిథిలాలు రోడ్లపై పడ్డాయి. అయితే ముఖ్యమైన విషయం ఏంటంటే.. అందరూ క్షేమంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. మరికొందరు తృటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. "నిన్న రాత్రి మేం ఇక్కడ లేము, వేరే చోట నిద్రపోయాం. ఉదయం వచ్చి చూసేసరికి మా ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది" అని ఓ బాధితుడు తన నివాసం శిథిలాల వద్ద నిలబడి ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల కారణంగా నగరంలోని పలు భవనాలు దెబ్బతిన్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోగా, ఎమర్జెన్సీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం భారీగా జరిగినా, తమ ప్రాంతంలో ప్రాణనష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. భయం, ఆందోళన మధ్య బతుకుతున్న సామాన్యులు ఈ యుద్ధం త్వరగా ముగిసి శాంతి నెలకొనాలని కోరుకుంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాడుదాం

**వికారాబాద్ లో జరిగిన సభ లో యస్ కె యం రాష్ట్ర కన్వీనర్ల పిలుపు.**



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా మార్చి 1/** కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు, ప్రజావ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాడుదాం అని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్, పశ్య పద్మ, మండల వెంకన్న, జక్కుల వెంకటయ్య,పి నాగిరెడ్డి పిలుపునిచ్చారు. (మార్చి 1న) వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండలం సిద్ధులూరు, జైద్ పల్లి,ధారూర్ మండలం కెరెల్లి గ్రామాల్లో, వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైతుల దగ్గర సంతకాలు సేకరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని,4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025 ఉపసంహరించాలని, వీబీ గ్రామగ్ చట్టం 2025 ను రద్దు చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, స్కీమ్ వర్కర్లు సహా కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు , సామాన్య ప్రజలపై ప్రారంభించిన కొత్త దాడులన్నింటినీ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లు 2025 రైతులకు , గృహ వినియోగదారులకు విద్యుత్ రేట్లను పెంచుతుంది , పీక్ అవర్ ఛార్జీలు స్మార్ట్ మీటర్లను విధిస్తుంది. బిజెపి ఎన్నికల ప్రచారాలలో కూడా హామీ ఇచ్చినట్లుగా స్మార్ట్ మీటర్లను అందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు నిర్ణయించిన విధంగా గ్రామీణ ప్రజలకు పని హామీ ఇచ్చే వీబీ=జు+గా ను రద్దు చేస్తూ వీబీ గ్రామగ్ చట్టాన్ని విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బహుళ జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకోవడం, ఇష్టానుసారంగా వసూలు చేసే స్వేచ్ఛ , విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి అనుమతించే కొత్త విత్తన బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమత్వాన్ని , స్వావలంబనను అమెరికాకు అప్పగించిందని. 385 రోజుల పాటు కొనసాగిన చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో డిసెంబర్ 9, 2021 నాటి లేఖలో కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, వీబీజలు దేశీయ కార్పొరేట్ కంపెనీల ఒత్తిడితో హామీ ఇవ్వబడిన పంటల సేకరణ, పూర్తి రుణ మాఫీ , విద్యుత్ హక్కుతో అన్ని పంటలకు సి 2+50% మీరా కోసం చట్టాన్ని అమలు చేయడంపై మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఒప్పందాన్ని అమలు చేయలేదు అని అన్నారు. వికారాబాద్ జిల్లాలో వ్యవసాయ మార్కెట్ , కూరగాయల మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు మంచినీళ్లు బాత్రూంలో, లైట్స్ కనీస వసతులు సౌకర్యాలు కల్పించాలి. రెస్టు రూమ్ లు ఏర్పాట్లు చెయ్యాలి. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు ఆర్ మహిపాల్, వై మహేందర్, సుదర్శన్, సత్యనారాయణ, వై గీత, ప్రభు లింగం, సురేష్, అనంతయ్య, ప్రవీణ్ కుమార్ మల్లేష్ బసిరెడ్డి ఆనందం రాజు పెంటయ్య అనసూయ నర్సింలు రాజు పెంట రెడ్డి శ్రీకాంత్ రెడ్డి లక్ష్మణ్ లక్ష్మి వెంకటమ్మ వివిధ గ్రామాల రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు.. తల్లిదండ్రులను మైమరిపించే విధంగా చిన్నారుల డ్యాన్సులు...

**అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు.. తల్లిదండ్రులను మైమరిపించే విధంగా చిన్నారుల డ్యాన్సులు...**

**చిన్నారులు దేవలోకంలోని దేవకన్యలా వేషాధారణలతో నృత్యాలు.. ఆనందోత్సవాలల్లో మునిగిపోయిన తల్లిదండ్రులు..**




సమస్త ప్రక్షాళనం - గుమ్మడిదల అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు దేవలోకంలోని దేవకన్యల వేషధారణలతో నృత్యాలు చేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆనందోత్సవాలల్లో మునిగిపోయారు మున్సిపల్ పరిధిలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ హై స్కూల్ గుమ్మడిదల, ఆచార్యాద స్కూల్ అన్నారం, పాఠశాలల యాజమాన్యం కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ చిమ్ముల లతా రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ చిమ్ముల మల్లారెడ్డి, అనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పాఠశాలలను ముస్తాబు చేసి పాఠశాల ప్రాంగణంలో వేదికను ఏర్పాటు చేసి వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి లతోపాటు కౌన్సిలర్ వివిధ పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు అందరినీ సాదరంగా ఆహ్వానించి వేదికపైకి తీసుకువెళ్లారు వేదికపై చిన్నారులు నిర్వహించినటువంటి నృత్యాలు తిలకిస్తూ ఆనందోత్సవాలల్లో మునిగితేలారు పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. చిన్నారులు బుడిబుడి అడుగులతో చిందులేస్తుంటే అవి చూసి మనసు ఆనందోత్సవాల్లో మునిగిపోయామన్నారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఆహ్వానించి చిన్నారుల నృత్యాలు తిలకించి ఆనంద ఫార్వస్యం చెందామన్నారు ఇందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి- 15 మంది భారతీయులు సేఫ్!



: పశ్చిమాసియాలో యుద్ధం మరింత తీవ్రమవుతోంది. దాడులు, ప్రతిదాడులతో ఆ ప్రాంతమంతా అతలాకుతలం అవుతోంది. ఇరాన్ ఇప్పుడు ఆయిల్ ట్యాంకర్లపై కూడా దాడులకు దిగుతోంది. ఒమన్ వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, ముసందమ్ ద్వీపకల్పం సమీపంలో 15 మంది భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న పలావు జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసింది. ఆదివారం జరిగిన ఈ దాడిలో నలుగురు వ్యక్తులు గాయపడినట్లు ఒమన్ అధికారులు ప్రకటించారు.

శనివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్- ఇజ్రాయెల్ సహా పలు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ముఖ్యంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారని ఆదివారం తెల్లవారుజామున టెహ్రాన్ ప్రకటించిన తర్వాత, ఇరాన్ ప్రతీకార తన దాడులను తీవ్రత మరింత పెంచింది.

ముసందమ్ గవర్నరేట్‌లోని ఖసాబ్ రేవుకు సుమారు 5 నాటికల్ మైళ్ల దూరంలో 'స్కైలైట్' అనే ఆయిల్ ట్యాంకర్‌పై ఈ దాడి జరిగినట్లు ఒమన్ మెరైన్ సెక్యూరిటీ సెంటర్ తెలిపింది. అయితే నౌకలో ఉన్న మొత్తం 20 మంది సిబ్బందిని (వీరిలో 15 మంది భారతీయులు, ఐదుగురు ఇరాన్ పౌరులు ఉన్నారు) సురక్షితంగా ఖాళీ చేయించినట్లు అధికారులు పేర్కొన్నారు. గాయపడిన నలుగురు సిబ్బందికి వివిధ స్థాయిల్లో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి భారత్ ఇప్పటికే సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది.

ఇరాన్ అణు కార్యక్రమంపై వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య వారాల తరబడి జరిగిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులకు పాల్పడ్డాయి. దీనితో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. అయితే ఈ పరిణామాలపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) స్పందిస్తూ, ఇరాన్, గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచకుండా పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మేము కోరుతున్నాము. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించి సమస్యలను పరిష్కరించుకోవాలి. అన్ని దేశాల సార్వభౌమాధికారం మరియు ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలి" అని ఎంఈఏ శనివారం పేర్కొంది.

**యూఏఈపై ఎటాక్- ఒక భారతీయుడు సహా 58 మందికి గాయాలు**

మరోవైపు గత రెండు రోజులుగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖూజు) వ్యాప్తంగా ఇరాన్ జరిపిన దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఒక భారతీయుడు సహా 58 మంది గాయపడినట్లు ఆదివారం అధికారులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై యూఏఈలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, గాయపడిన భారతీయ పౌరుడి వివరాలు తమకు తెలుసని, ప్రస్తుతం ఆసుపత్రి వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. "సదరు భారతీయ పౌరుడు ప్రస్తుతం ప్రమాదం నుంచి బయటపడ్డారు. మేము సాధ్యమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్నాము" అని రాయబార కార్యాలయం పేర్కొంది.

అధికారులు విడుదల చేసిన జాబితా ప్రకారం, గాయపడిన వారిలో పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్‌కు చెందిన ప్రవాసులు కూడా ఉన్నారు. "యూఏఈ పౌరులతో పాటు ఈజిప్ట్, ఇథియోపియా, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్, ఇరాన్, భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక, అజర్‌బైజాన్, యెమెన్, ఉగాండా, ఎరిట్రియా, లెబనాన్స ఆఫ్ఘనిస్థాన్ వంటి పలు దేశాలకు చెందిన పౌరులు కలిపి మొత్తం 58 మందికి స్వల్ప గాయాలయ్యాయి" అని అధికారిక ప్రకటన వెల్లడించింది.

కాగా, యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ, 'ఇరాన్ ప్రయోగించిన 165 బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకున్నామని, అందులో 152 క్షిపణులను గాలిలోనే ధ్వంసం చేయగా, 13 సముద్రంలో పడిపోయాయి. అలాగే రెండు క్రూయిజ్ క్షిపణులను, మొత్తం 541 ఇరాన్ డ్రోన్లను అడ్డుకున్నామని, వాటిలో 506 డ్రోన్లను కూల్చివేసినట్లు' పేర్కొంది.

**అంగరంగ వైభవంగా సాగిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం.**

**స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ దంపతులు.**





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా మార్చి 01/.పరిగి.** పరిగి పట్టణంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో కొనసాగుతున్న 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం భక్తి శ్రద్ధలతో సాగింది.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ,వారి సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి స్వామివారి కళ్యాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు.కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## వికారాబాద్ లో రాహుల్ గాంధీ ముఖ్య మంత్రి వి వి ఐ పి ల పర్యటనల దృశ్య ట్రాఫిక్ మళ్లింపు. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా మార్చి 1.** నేడు వికారాబాద్ పట్టణం లోని అనంతగిరి ప్రాంతాల్లో గౌరవ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర ప్రముఖులు పర్యటించనున్న నేపథ్యంలో, శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా , తెలిపారు. ఈ సందర్భంగా, వికారాబాద్ నుండి తాండూర్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలకు, అలాగే తాండూర్ నుండి వికారాబాద్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గలు అయినా బుగ్గ రామలింగేశ్వర స్వామి రోడ్డు మరియు మెరినాట్స్ మీదుగా జైదుపల్లి కి వెళ్ళే రోడ్డుల ద్వారా రాకపోకలు జరపాలని ఎస్పీ అన్నారు.అదేవిధంగా, ఎస్ ఏ పి కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం, వారిని తీసుకురావడంఉతీసుకెళ్లే వాహనాల కోసం కాలేజ్ ప్రాంగణం బయట ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ పోలీసుల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్లను గమనించి పోలీస్ అధికారులకు సహకరించాలని, భద్రతా సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపారు . ట్రాఫిక్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## నేడు వికారాబాద్‌కు రాహుల్ గాంధీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. అనంతగిరిలో భారీ ఏర్పాట్లు.



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 01/** వికారాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు జిల్లాలో పర్యటించనున్నారు. అనంతగిరి హరిత రిసార్ట్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులు రేపటితో ముగియనున్నాయి. ఈ ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరై, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా ఇరు రాష్ట్రాల ముఖ్య నేతలు పాల్గొంటారు. రాహుల్ రాక నేపథ్యంలో పోలీసులు పట్టణంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# విజయవంతంగా ముగిసిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఫైనల్ రేసింగ్ బగ్గీల పోటీలు

సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా జరిగిన "ఈ బాజా సే ఇండియా 2026బగ్గీల పోటీలు" ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ సి.ఎస్. మహేందర్ గారు హాజరైనారు వారు మాట్లాడుతూ బాజా సే ఇండియా పోటీలలో పాల్గొంటున్న టీమ్స్ కి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు సంతోషముగా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ పాల్గొన్నారు. మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇటువంటి పోటీలు నిర్వహిండం ప్రథమమని అటువంటి పోటీలు 2024, 2025, 2026 వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత తమ ఇంజనీరింగ్ కాలేజీకి చెందుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది.

బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే ప్రధానఉపన్యాసంలో మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించటం యిది మొదొవసారి అని మా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ శ్రీ కె వి విష్ణురాజు గారి దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని వారి ఆలోచన రూపమే నేటి ఈ భారీ ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని తెలియపరిచారు

ఈ కార్యక్రమానికి అతిధిగా శ్రీ మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా , పాల్గొన్నారు,.డాక్టర్ జి నాగరాజన్, ప్రెసిడెంట్ సే ఇండియా, శ్రీ షుహే కోయెన్, బి 2 బి అమ్మకాలు మరియు మార్కెటింగ్ సలహాదారుడు హెచ్ఐపిపి, మరియు విశిష్ట అతిధిగా శ్రీ శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ రిటైల్, భారత్ పెట్రోలియం పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ అన్ని టీమ్స్ కు అభినందనలు చెప్పారు ఈ పోటీలకు పైన చెప్పిన వారి సహాయం, తోడ్పాటు మరువలేమని వారి సహాయంతో ఈ కార్యక్రమాన్ని చాల చక్కగా నిర్వహించామని ముఖ్యంగా బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చాలా అద్భుతమైన సహాయం తోడ్పాటు అందించిందని శ్రీ బాలరాజ్ సుబ్రమణియన్, బాజా సే ఇండియా చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరిచారు.

ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 11 రాష్ట్రాల నుండి 1500 వందల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియపరిచారు. మొత్తం 51 బగ్గీలు రెజిస్ట్రర్ చేసుకోగా చివరి పోటీ సమయానికి 32 బగ్గీలు మాత్రమే అర్హత సాధించాయని తెలియపరిచారు. మహారాష్ట్ర నుండి 13 టీమ్స్, తమిళనాడు నుండి 9 టీమ్స్, ఆంధ్రప్రదేశ్ నుండి 4 టీమ్స్, కర్ణాటక నుండి 4 టీమ్స్, కేరళ నుండి 4 టీమ్స్, తెలంగాణ నుండి 4 టీమ్స్, ఝార్ఖండ్ నుండి 2 టీమ్స్, మధ్యప్రదేశ్ నుండి 2 టీమ్స్, ఢిల్లీ, హరియాణా, పంజాబ్ నుండి ఒక్కొక్క టీమ్స్ పాల్గొన్నాయని తెలియపరిచారు.

ఈ ఉత్కంఠ పోటీలలో విజేతలు:

01. మొదటి బహుమతి : డాక్టర్ విశ్వనాథ్ కరద్ వీఐు వరల్డ్ పీస్ యూనివర్శిటీ, పూణె, బహుమతి నగదు రూ.150000/-

02. రెండవ బహుమతి: ఖూజు సాంకేతిక విశ్వవిద్యాలయం, కర్ణాటక, బహుమతి నగదు రూ.100000/-

03. మూడవ బహుమతి: డివై పాటిల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొల్హాపూర్, , బహుమతి నగదు రూ.75000/-

04. వాహన స్థిరత్వానికి రెండవ బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.20,000/

05. వాహన తయారీ ఎక్సలెన్స్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.40,000/

06. వెహికల్ కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.30,000

07. బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్













ముత్తు లాగు బాజా సే ఇండియా 2026 ద్రోణాచార్య అవార్డు గ్రహీత గా ఎంపికయ్యారుశ్రీ మనోనీత్ సింగ్ , అడ్వైసర్ అఫ్ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ డ్ స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె రాయుడు, డాక్టర్ జప్ర.మధుబాబు, డాక్టర్ డి వి రాజు మెకానికల్ ప్రొఫెసర్ అఫ్ ది ఈవెంట్ ఆర్గనైజర్, డాక్టర్ వరుణ్ హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ అఫ్ బివిఆర్ఐటి పాల్గొన్నారుఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యంబాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు మేనేజర్, శ్రీ బి బాపిరాజు గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ టిఎల్ఎన్ సురేష్ గారు వారు నిరంతరం కృషి వలన ఈ ప్రోగ్రాం విజయవంతమైనది

## అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు..

### తల్లిదండ్రులను మైమరిపించే విధంగా చిన్నారుల డ్యాన్సులు...

### చిన్నారులు దేవలోకంలోని దేవకన్యలా వేషాధారణలతో నృత్యాలు.. ఆనందోత్సవాలల్లో మునిగిపోయిన తల్లిదండ్రులు..

సమస్త ప్రక్షాళనం - గుమ్మడిదల అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు దేవలోకంలోని దేవకన్యల వేషధారణలతో నృత్యాలు చేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆనందోత్సవాలల్లో మునిగిపోయారు మున్సిపల్ పరిధిలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ హై స్కూల్ గుమ్మడిదల, ఆచార్యాద స్కూల్ అన్నారం, పాఠశాలల యాజమాన్యం కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ చిమ్ముల లతా రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ చిమ్ముల మల్లారెడ్డి, అనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పాఠశాలలను ముస్తాబు చేసి పాఠశాల ప్రాంగణంలో వేదికను ఏర్పాటు చేసి వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి లతోపాటు కౌన్సిలర్ వివిధ పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు అందరినీ సాదరంగా ఆహ్వానించి వేదికపైకి తీసుకువెళ్లారు వేదికపై చిన్నారులు నిర్వహించినటువంటి నృత్యాలు తిలకిస్తూ ఆనందోత్సవాలల్లో మునిగితేలారు పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. చిన్నారులు బుడిబుడి అడుగులతో చిందులేస్తుంటే అవి చూసి మనసు ఆనందోత్సవాల్లో మునిగిపోయామన్నారు ఈ సందర్భంగా పాఠశాల






యాజమాన్యానికి ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఆహ్వానించి చిన్నారుల నృత్యాలు తిలకించి ఆనంద ఫార్వస్యం చెందామన్నారు ఇందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయిలాపూర్ సర్పంచ్ కుర్మా స్వప్న శేఖులు



సమస్త పక్షాళనం: మెదక్ జిల్లా కౌడిపల్లి. మార్చి 1 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామంలోనీ చింతలగారి లింగమ్మ బాలరాజు కూతురి వివాహ వేడుకకు గౌరవనీయులైన సర్పంచ్ కుర్మా స్వప్నశేకులు గారు మరియు చింత లక్ష్మణ్,తమ్మలి మహిపాల్, కుకుట్లపల్లి శ్రీనివాస్, కుమ్మరి సుధాకర్,నాయిని సత్యనారాయణ,మన్నె రాజేశ్వర్, చింతలగారి వెంకటేష్ గార్లు హాజరయ్యారు. నూతన వధూవరులను కలిసి, వారికి అక్షింతలు.వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

మేనిఫెస్టో ప్రకారంగా పేదింటి ఆడబిడ్డలకు పుస్తె మెట్టెలకు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు బహుమతిగా సర్పంచ్ కుర్మా స్వప్నశేకులు గారు అందజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుడు అమరుడు దావల్ మహేందర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. 01/ నేడు అనగా 02-03- 2026 రోజున ఉదయం 9గంటలకు తెలంగాణ ఉద్యమ అమరుడు కీర్తిశేషులు దావల్ గారి మహేందర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నవబుపేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గేట్ మహేందర్ రెడ్డి విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మిత్రులు, తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు ,కార్యకర్తలు సమయానుకూలంగా రావాల్సిందిగా మనవి. ఇట్లు: కీర్తిశేషులు ధావల్ గారి మహేందర్ రెడ్డి మిత్ర బృందం తెలిపారు.

## మాదిగ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ



సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్,మార్చి 01 :వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధించుకోగలిగామని, అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పరిగి నియోజకవర్గ ఇన్చార్జ్ గుట్ట కింది రవికుమార్ మాదిగ, పూడూరు మరియు వికారాబాద్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, మాజీ సర్పంచ్ రత్నం, డైరెక్టర్ అంజయ్య, రిపోర్టర్ రత్నం, ఆర్.ఆర్.ఆర్ రవీందర్ రెడ్డి, చంద్రయ్య, రామచంద్రయ్య, శ్రీనివాస్, నర్సింలు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## కరాచీలోని అమెరికా కాన్సులేట్ పై నిరసనకారుల దాడి

### గేట్లు బద్దలుకొట్టి లోపలికి చొచ్చుకెళ్లేందుకు ఆందోళనకారుల ప్రయత్నం

### ఖమేనీ మృతితో ఉగ్రరూపం దాల్చిన నిరసనకారులు

### కాన్సులేట్ ప్రధాన భవనంపై రాళ్ల వర్షం.. పోలీసుల లాఠీఛార్జ్

### ఇజ్రాయెల్, అమెరికా వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన కరాచీ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణవార్త పాకిస్థాన్‌లో చిచ్చు రేపింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోయారన్న సమాచారంతో ఆగ్రహానికి గురైన వందలాది మంది నిరసనకారులు ఆదివారం కరాచీలోని అమెరికా కాన్సులేట్‌ను ముట్టడించారు. దీంతో కరాచీ వీధులు రణరంగాన్ని తలపించాయి. అమెరికా వ్యతిరేక నినాదాలతో హోరెత్తించిన ఆందోళనకారులు, కాన్సులేట్ భద్రతా వలయాలను ఛేదించుకుని లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు.కాన్సులేట్ వెలుపల భారీగా మోహరించిన పోలీసులకు, నిరసనకారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది. ఆందోళనకారులు పోలీసులపైకి విచక్షణారహితంగా రాళ్లు రువ్వగా, వారిని చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. కొన్ని వీడియో దృశ్యాల ప్రకారం.. అనేకమంది నిరసనకారులు కాన్సులేట్ ప్రధాన గేట్లను బద్దలుకొట్టి కాంపౌండ్‌లోకి ప్రవేశించారు. అక్కడ ఉన్న భవనం కిటికీ అద్దాలు, తలుపులను ధ్వంసం చేస్తూ లోపలికి వెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నించారు.

# కర్ణాటక ఉ మహారాష్ట్ర పాదయాత్ర భక్త బృందాలతో రెండవ విడత సమన్వయ సమావేశం



సుదీర్ఘముగా జరిగిన ఈ సమావేశములో ఉత్సవ సంబంధి పలు అంశాలు కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ కర్ణాటకలోని భాగల్‌కోట్ జిల్లా తాలుకా కేంద్రమైన తేర్‌దాళ్‌లో జరిగిన మొదటి సమన్వయ సమావేశానికి మరియు ధర్మప్రచారంలో భాగంగా అక్కడ జరిపిన ధర్మరథయాత్ర మరియు కల్యాణోత్సవానికి కర్ణాటక మరియు మహారాష్ట్ర భక్త బృందాలు ఎంతగానో సహకరించాయని చెబుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఉగాది ఉత్సవాలలో అనగా తేది : 06.03.2026 నుంచి 15.03.2026 వరకు అయిదురోజులపాటు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుందని, ఉత్సవాల రోజులలో శ్రీ స్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదని పేర్కొంటూ, ఈ విషయములో భక్త బృందాల ప్రతినిధులు భక్తులలో అవగాహన కల్పించాలన్నారు. అయితే ఉత్సవాలకంటే 10 రోజుల ముందునుంచి అనగా 06.03.2026 నుండి 15.03.2026 వరకు ప్రతీరోజు నిర్దిష్ట వేళలలో నాలుగు విడతలుగా భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ స్పర్శదర్శనం టికెట్ రుసుము రూ. 500/-లుగా నిర్ణయించడం జరిగింది. ఒక్కొక్క విడతలో కరెంట్ బుకింగ్ ద్వారా 1500 టికెట్లు మాత్రమే ఇవ్వబడుతాయన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ ద్వారా మరో 500 టికెట్లు అందుబాటులో ఉంచబడ్డాయన్నారు. ఈ ఆన్‌లైన్ టికెట్లను ఒఒఒ.ఠతీఱబఅశ్రీఱఅవఱఖబర్ట్ఱుఒఒ.శీతీస్త్ర లేదా ఒఒఒ.ఖజ్‌ఏఎజూశ్రీవం.ఖజూ.స్త్రశీజ.ఱఅ



పొందవచ్చు. అదేవిధంగా మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 ద్వారా కూడా స్పర్శ దర్శనం టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. అదేవిధంగా భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో చలువపందిర్లు వేయడం జరుగుతుందన్నారు. అన్ని చలువపందిర్ల వద్ద మంచినీటి సదుపాయం కల్పించబడుతుందన్నారు. క్యూలైన్లలో భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వితరణకుగాను స్వచ్ఛందసేవకులు సేవలను అందించాలన్నారు.

ఉత్సవాల సందర్భంగా క్షేత్రపరిధిలో పలుచోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేయబడుతాయన్నారు. అదేవిధంగా దేవస్థానం వైద్యశాల నిరంతరం వైద్యసేవలను అందిస్తుందన్నారు. శ్రీశైలక్షేత్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యకేంద్రం కూడా నిరంతరం వైద్యసేవలు అందిస్తుందని పేర్కొన్నారు. స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా బహిరంగ మలమూత్ర విసర్జనలను క్షేత్రపరిధిలో నిషేధించడం జరిగిందని, కావున భక్తాదులందరు దేవస్థానం పలుచోట్ల ఏర్పాటు చేసిన శౌచలయాలలోనే తమ కాలకృత్యాలను తీర్చుకోవాలన్నారు. ఈ విషయమై స్వచ్ఛందసేవా సంస్థల వారు భక్తులలో మరింత అవగాహన కల్పించాలన్నారు.

ఉగాది మహోత్సవాలలో కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సేవకుల సేవలను వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ స్వచ్ఛంద సేవకులు స్వామివారి ఆలయం, ముఖమండపం, నందిమండపం, ధ్వజస్తంభం, అమ్మవారి ఆలయం, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతిశీఘ్రదర్శనం ఉచిత క్యూలైన్, భక్తులు దర్శనానికి వేచి ఉండే క్యూ కాంప్లెక్స్, పుష్కరిణి, గంగాభవానిస్నానఘట్టాలు, పాతాళగంగ హాటకేశ్వరం, సాక్షిగణపతి, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలు, అన్నదానం, వైద్యశాల, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, తాత్కాలిక సమాచార కేంద్రాలు తదితర చోట్ల ఆయా సేవలను అందించవలసి ఉంటుందన్నారు లాటరీ ద్వారా సేవా ప్రదేశాల కేటాయింపుస్వచ్ఛంద సేవకులకు సేవా ప్రదేశాల కేటాయింపులో పారదర్శకత కోసం గతంలో వలెనే స్వచ్ఛందసేవా బృందాల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో సేవా ప్రదేశాలను కేటాయించడం జరిగింది.

# ఆ ఒక్క రాష్ట్రంలో ఏకంగా 134 రాజకీయ పార్టీలు.. మన పక్కనే.. ఎక్కడంటే..?

ఆ ఒక్క రాష్ట్రంలో ఏకంగా 134 రాజకీయ పార్టీలు.. మన పక్కనే.. ఎక్కడంటే..?

మీకు తెలిసి మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్ని ఉన్నాయి.. పది లోపు ఉన్నాయా.. లేదా అంతకు మించి ఉన్నాయా.. అటు ఇటుగా అంతకు మించి లేవని ఖచ్చితంగా చెప్పగలం.. కానీ మన పక్కనే ఉన్న తమిళనాడులో ఎన్ని రాజకీయ పార్టీలు ఉంటాయో తెలుసా. తమిళనాడులో ఇప్పటిదాకా అక్కడ అధికారంలోకి వచ్చింది డీఎంకే, లేదంటే అన్నా డీఎంకే.. ఈ రెండే.. వాటితో కలిసి మరో నాలుగైదు పార్టీలు ఉంటాయి . ఇక్కడంటే రెండు తెలుగు రాష్ట్రాలు కాబట్టి జాతీయ పార్టీలతో కలుపుకుని పది పార్టీలు దాకా అనుకున్నాం.. అక్కడ ఒకే రాష్ట్రం.. మహా అయితే పది కంటే ఉంటాయా అనుకుంటున్నారా అస్సలు కాదు.. అక్కడ పార్టీల సంఖ్య ఎప్పుడో సెంచరీ దాటేసింది.. అవును తమిళనాడు అంటే కేవల తమిళం మాతృ భాష కలిగిన రాష్ట్రం మాత్రమే కాదు.. శతాధిక పార్టీల నాడు.. తమిళనాడు..తమిళనాడు అనగానే చాలా గుర్తొస్తాయి.. అందులో ముందుగా అక్కడ రాజకీయాల తీరు .. ప్రత్యేకమైన నేతల మధ్య వైరం.. ఇంకా చెప్పాలంటే ప్రస్తుత రాజకీయాల్లో కీలకమైన ఉచిత పథకాలు పురుడు పోసుకున్న గడ్డ.. ఇక గడిచిన కొన్ని దశాబ్దాలుగా అక్కడ రాజ్యమేలిన పార్టీలు ఏవీ అంతే రెండే రెండు పార్టీల పేర్లు గుర్తొస్తాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకే, ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీ. ఇక జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి లు ఈ రెండు పార్టీలతో గత కట్టి పోటీ చేస్తూ ఉండడం కూడా తెలిసిందే. ఈ పార్టీల తర్వాత ఆమధ్య పార్టీని స్థాపించిన విజయకాంత్ అనారోగ్యంతో ఆయన మరణం తర్వాత ఆ పార్టీని ఆయన సతీమణి ప్రేమలత నడిపిస్తున్నారు.. మొన్న ఆమధ్య కమలహాసన్ ఏర్పాటు చేసిన మొక్కలు నీది మయ్యం పార్టీ ఒకటి.. ఏడీఎంకే నుంచి బహిష్కరణ జరిగిన తర్వాత దివంగత జయలలిత నెచ్చెలి శశికళ మేనల్లుడు స్థాపించిన అమ్మ మక్కల్ మున్నేట్ర కలగం. ప్రస్తుతం తమిళనాడు రాజకీయాల్లో చర్చినియాంశంగా ఉన్న నటుడు విజయ స్థాపించిన టీవీకే.. అన్న డీఎంకే పార్టీకి ప్రాతినిధ్యం



వహిస్తున్న ఏడపాడి పలని స్వామి పై ఆగ్రహంతో రగిలిపోతున్న శశికళ ఆ పార్టీని ఆ పార్టీ ఓటు బ్యాంకును దెబ్బ కొట్టేందుకు కొత్తగా ప్రకటించిన మరో కొత్త పార్టీ.. ఇలా అన్ని పార్టీలు గురించి మాట్లాడుకున్న పదికిమించి పార్టీలు లేవు కదా అనుకోవద్దు.. తమిళనాడులో చిన్నాచితకతో కలిపి అధికారాన్ని దక్కించుకున్న పెద్ద పార్టీలు కలిపి 134 కంటే ఎక్కువ పార్టీలు ఉన్నాయి.. ఇందులో 60 రాజకీయ పార్టీల కంటే ఎక్కువ ప్రతి ఎన్నికలలో పోటీ చేస్తుంటాయి.. ఒక్కో కూటమిలో పది నుంచి 15 కంటే ఎక్కువ పార్టీలు కూడా కలిసి పోటీ చేసిన సందర్భాలు ప్రతి ఎన్నికల్లో చూస్తుంటాం.. గత 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేసిన పార్టీల విషయం అటుంచితే కూటమిగా పోటీ చేసిన పార్టీల సంఖ్య అక్షరాల 63.. అవును మీరు ఏమాత్రం ఆశ్చర్యపోనక్కర్లేదు. తమిళనాడులో ఉన్నన్ని రాజకీయ పార్టీలు దేశంలో మరే రాష్ట్రంలోనూ ఉండవని ఎలాంటి సంకోచం లేకుండా చెప్పొచ్చు..అన్ని పార్టీల పేరు చెప్పడానికి సమయం సరిపోదు.. మచ్చుకు కొన్ని పార్టీల లిస్టు గమనించండి మీకే తెలుస్తుంది. డీఎంకే, అన్నా డీఎంకే, కాంగ్రెస్, బీజేపీ, ఏం.డి.ఏం.కే, డి.ఎం.డి.కే, ఏం.ఎం.కే, పై.ఏం.కే, ఎస్. ఎం.కే , టి.ఏం.సి, ఎన్.టి.కే, విసికే, వామపక్షాలు, ద్రవిడ దేశం పార్టీ, విజయ్ స్థాపించిన టి.వి.కే, ఐ. జే.కే, ఎస్.ఏం.కే, ఏం.జే.కే, ఏ.ఐ.ఎఫ్.బి, ఐ. ఎన్.ఎల్, ఐ.యు.ఏం.ఎల్, పి.బి.కే, ఎస్.డి.పి.ఐ, శశికళ కొత్త పార్టీ.. ఇలా గత ఎన్నికల్లో నాలుగు కూటములు ఒక్కో కూటమి తో 15 పార్టీల వరకు కలిసి పోటీ చేశాయి.. అయితే ఇక్కడ ఓ విషయం.. కూటమిలో ఉన్న పార్టీలన్నీ ఆయా పార్టీల గుర్తుల మీద కాకుండా పొత్తును లీడ్ చేస్తున్న ప్రధాన పార్టీల గుర్తుపై పోటీ చేస్తుంటాయి.. ఇవి కాకుండా చిన్న పార్టీలు సొంతంగా సింగిల్ గా పోటీ చేస్తుంటే.. మిగిలిన మరి కొన్ని పార్టీలు కేవలం లెటర్ ప్యాడ్ కు చౌరస్తాలో ధర్నాలకు పరిమితం అవుతుంటాయి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో 62 పార్టీలు తమిళనాడులో పోటీ చేసినట్లు ప్రకటించగా ఈ ఎన్నికల్లో మరి కొన్ని పార్టీలు కొత్తగా ఏర్పాటయ్యాయి.. తెలుగు ప్రజల కోసం అంటూ తమిళ తెలుగు నేషనల్ పార్టీ అంటూ కొత్తగా వచ్చింది.. ఇక విజయ్ టివికే, శశికళ పార్టీ అమ్మో లిస్ట్ మరింత పెరిగింది..

## శ్రీశైలం దేవస్థానంలోనిచంద్రగ్రహణం కారణంగా మార్చి 3న ఆలయద్వారాలు మూసివేత




చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన ఉదయం గం. 6.00ల నుండి రాత్రి గం. 7.30 ల వరకు ఆలయ ద్వారాలు మూసివేయబడతాయి. ఈ కారణంగా ఆలయములోని అన్నీ ఆర్జితసేవలు, పరోక్షసేవలు, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం టికెట్లు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి. అదే విధశీగానే సాక్షిగణపతి, హాటకేశ్వరంఉఫాలధార - పంచధార ,శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం జరుగుతుంది. దేవస్థాన దత్తత దేవాలయాలలో కూడా యిదేవిధంగా ఆలయద్వారాలు మూసివేయబడుతాయి. 3వ తేదీ ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలు తెరచి మంగవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజలు, మహామంగళహారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతులు సమయం నుంచే అనగా గం. 4. 30ల నుంచి గం. 5.30 గంటల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, అమ్మవారి దర్శనం కల్పించబడుతుంది. అనంతరం ఉదయం గం.6.00లకు శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయద్వారాలను మూసివేయ బడుతాయి. తిరిగి రాత్రి గం. 7.30లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం.9.00లకు శ్రీ స్వామిఅమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతుల సమయం నుంచే అనగా రాత్రి గం.9.00ల నుండి రాత్రి గం. 10.30ల వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకార దర్శనం, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబడుతాయి. గ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన అన్నప్రసాదవితరణ కూడా నిలుపుదల చేయబడింది.

## శ్రీశైలం దేవస్థానంలోని శాస్త్రోక్తంగా కామదహనం






ఈరోజు (01.03.2026) ఫాల్గుణ శుద్ధ చతుర్దశిని పురస్కరించుకుని సాయంకాలం 6.30 గంటలకు ఆలయ ముందుభాగంలోని గంగాధరమండపం వద్ద కామదహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయంలో శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను జరిపించబడ్డాయి. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో మనోహర గుండం ఎదురుగా వేంచేబు చేయించి విశేషపూజలను నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహించబడింది. ఈ పల్లకీసేవలోనే ఉత్సవమూర్తులు గంగాధర మండపం వరకు తోడ్కొని వచ్చి శాస్త్రోక్తంగా పూజదికాలు జరిపించిన తరువాత సాంప్రదాయాన్ని అనుసరించి మన్మథ రూపాన్ని దహనం చేయడం జరిగింది.

కాగా మన్మథుడు శివతపోభంగం చేయగా, కోపించిన పరమేశ్వరుడు మన్మథుడిని ఫాల్గుణ శుద్ధ చతుర్దశి రోజే దహించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే కామదహనాన్ని నిర్వహించడం సాశీప్రదాయమైనది.

కామదహన కార్యక్రమాన్ని వీక్షించడం వలన శివకటాక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ మైనార్టీ కో-ఆప్షన్ పోటీలో చోటు ఖాన్.!









**వయసులో చిన్నోడు.. గుణంలో గుణవంతుడు.. ధనంలో మాత్రం పేదవాడు**

**20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చోటు ఖాన్ సేవలు అమోఘం..**

**అటు మంత్రి మనసులో మంచి స్థానం.. ఇటు వైస్ చైర్మన్ గుండెల్లో తమ్ముడి స్థానం**

**20ఏళ్లలో ఏ పదవి ఆశించలేదు.. ఈసారి కోఆప్షన్ పదవి ఆశిస్తున్న..**

**మా తండ్రి దామోదర్ రాజనర్సింహ కరుణించి.. కోఆప్షన్ పదవి ఇస్తారని ఆశిస్తున్నా..**

**జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకులు చోటు ఖాన్**

ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల నగర మోగడంతో ఆందోల్ జోగిపేట మున్సిపల్ కి సైతం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే జోరు హవా కొనసాగింది. మంత్రి దామోదర రాజనర్సింహ మాటకు కట్టుబడి పార్టీలో పలు సమావేశాలకు చోటు ఖాన్ ముందుండి తన వంతు సేవా కార్యక్రమంలో దూసుకెళ్తున్నాడు.

**కుటుంబ నేపథ్యం**

మైనార్టీ నిరుపేద కుటుంబంలో పుట్టిన చోటు ఖాన్ చిన్నవాడు.వీరు మొత్తం ఐదు మంది అన్నదమ్ములు.. వీరిలో రెండవ అతను అన్నయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇంట్లో చిన్నోడు అయినా చోటు కుటుంబ బరువు బాధ్యతలు ఒకవైపు..కాంగ్రెస్ పార్టీ బాస్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించిన బాధ్యతలు మరోవైపు సమర్థవంగా నిర్వహిస్తున్నారు.20 ఏళ్లుగా ఏ పార్టీని కాదని కాంగ్రెస్ నా పార్టీ అని నమ్ముకున్న నిజమైన కార్యకర్త ఎవరంటే చోటు ఖాన్ అని చెప్పవచ్చు. అప్పటి గులాబీ పార్టీ ఇతనిపై బెదిరింపులు కేసులు పెట్టిన చిన్నోడు అదరలేదు.. బెదరలేదు ధైర్యమే మా బాసు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అని ఖరా ఖండిగా చెప్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో 15వ వార్డు కు చెందిన చోటు ఖాన్ తన సొంత వార్డును కూడా కాదని.. గత 17 వార్డు కాంగ్రెస్ డైనమిక్ కౌన్సిలర్ చిట్టిబాబు తనకు తన అప్పజెప్పిన పనులు అన్ని విధాలుగా చూసుకున్నారు.అప్పటికే 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబుతో శభాష్ అనిపించుకున్నారు ఇటు చిట్టితో ఉండి ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 15వ వార్డు నుండి చిట్టిబాబును భారీ మెజార్టీతో గెలిపించడంలో ఇతని పాత్ర కీలకంగా ఉందని చెప్పవచ్చు.కౌన్సిలర్ చిట్టిబాబు ముద్దుగా తమ్ముడు చోటు ఎక్కడ అనగానే క్షణాల్లో వాలి పోతాడు.. సేవా కార్యక్రమంలో ముందుండి అన్ని పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. చోటు మాత్రం ఇప్పటికీ ఏ చిన్న పోస్ట్ ఆశించలేదు కారణం టాలెంట్ ఉన్న.. ఆర్థిక స్తోమత లేదు... కానీ నాకు మా తండ్రి లాంటి దామోదర్ రాజనర్సింహనే నాకు అండదండ కొండంత బలం అంటున్నాడు.

**ఈసారి మైనార్టీ కోటాలో కోఆప్షన్ ఆశిస్తున్నా.. :-చోటు ఖాన్**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది.ఇక్కడ మున్సిపల్ పాలకవర్గం సైతం కొలువుదీరింది. ఇక మిగిలిన కో ఆప్షన్ల మెంబర్ల కోసం ఎన్నికల అధికారులు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. కో ఆప్షన్ బరిలో ఉంటున్న చోటు మాత్రం నాకు అవకాశం కల్పించాలని మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేస్తున్నాడు. ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా ఆర్థిక స్తోమత లేకపోయినా ఏ నాయకుడు గుర్తించకపోయినా తండ్రి లాంటి మంత్రి దామోదర నాకు అండగా ఉన్నాడని నమ్ముకొని పార్టీకి సేవ కార్యక్రమాలు చేస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా చోటు ఆర్థికంగా తన స్తోమత లేకపోయినా దృఢ సంకల్పంతో ఆపదలో ఉన్నవారికి మంత్రి, వ్యక్తిగత సహాయకులతో పనులు చేయిస్తున్నాడు. ఈసారి మైనారిటీ కోఆప్షన్ పోటీలో నేను ఉన్నాను. నా తండ్రి మంత్రి దామోదర పార్టీని నమ్ముకున్న నిరుపేద కుటుంబానికి చెందిన నాకు కోఆప్షన్ మెంబెర్ గా అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్న అని చోటు అన్నారు. మరి కోఆప్షన్ మెంబర్ల ఎన్నికల్లో మైనార్టీ యువజన నాయకులు కౌన్సిలర్ చిట్టిబాబు నా తమ్ముడు చోటు ఖాన్ కు కో ఆప్షన్ పదవి అవకాశం మంత్రి దామోదర రాజనర్సింహ కల్పించి వారి కుటుంబంతో పాటు సేవకుడైన చోటుకి కో ఆప్షన్ పదవి ఇచ్చి న్యాయం చేస్తారని మేమందరం ఆశిస్తున్నాం అన్నారు.చోటుకు కో ఆప్షన్ ఇస్తే మాత్రం ఆ పదవికి, మున్సిపల్ అభివృద్ధికి బాటలు వేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన చోటు అన్నారు. కన్నతల్లికి చేసిన సేవ లాగే 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న చోటుకు మంత్రి దామోదర రాజనర్సింహ న్యాయం చేయాలని పట్టణ మైనార్టీ నాయకులు కౌన్సిలర్లు కోరుతున్నారు మరి మంత్రి న్యాయం చేస్తాడా లేదా అనేది వేచి చూడాల్సిందే...!

## ఖమేనీ మరణంతో విషాదంలో యూపీ, కర్ణాటకలోని ఊర్లు- ఆ గ్రామాలతో సుప్రీం లీడర్‌కు కనెక్షన్ ఏంటి?



ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ క్రమంలో ఖమేనీతో సంబంధం ఉన్న భారత్‌లో ఉన్న కొన్ని గ్రామాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఖమేనీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్ బారాబంకీ జిల్లాలోని బడోసరై ప్రాంతంలోని కింతూర్‌తో అయతుల్లా అలీ ఖమేనీ గురువు అయతుల్లా రుహోల్లా మునావి ఖమేనీకి సంబంధాలు ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అయతుల్లా రుహోల్లా మునావి ఖమేనీ పూర్వీకులు సుమారు 150 ఏళ్ల క్రితం కింతూర్ నుంచి ఇరాన్‌కు వలస వెళ్లారని అన్నారు.

'రుహోల్లా తాత ఊరు కింతూరే'

ఇదే విషయంపై ఖమేనీ కుటుంబం నుంచి వచ్చిన వారసుడిగా చెప్పుకునే సయ్యద్ నిహాల్ అహ్మద్ కజ్మీ స్పందించారు. కింతూర్‌ను అయతుల్లా రుహోల్లా ఖమేనీ తాత సయ్యద్ అహ్మద్ మునావి జన్మస్థలంగా పరిగణిస్తారని అన్నారు. మునావి భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. 1834లో మతపరమైన ప్రయాణంలో ఇరాన్‌కు వెళ్లిపోయారని పేర్కొన్నారు. ఆ తర్వాత మునావి ఇరాన్‌లోని ఖమేనీ నగరంలో స్థిరపడ్డారని, అక్కడే అతడి మనవడు రుహోల్లా ఖమేనీ జన్మించారని వెల్లడించారు.

"1989లో అయతుల్లా రుహోల్లా మునావి ఖమేనీ మరణం తర్వాత ఆయన వారసత్వాన్ని అయతుల్లా అలీ ఖమేనీ మందుకు తీసుకెళ్లారు. అయతుల్లా అలీ ఖమేనీ మరణం బాధాకరం. ఆయనపై చేసిన దాడి మానవత్వంపై జరిగిన దాడి. అయతుల్లా రుహోల్లా మునావి ఖమేనీ శిష్యుడు మరణం ఇరాన్‌కు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు తీరని లోటు" అని సయ్యద్ కజ్మీ పేర్కొన్నారు.

'హింస ఏ సమస్యకు పరిష్కారం కాదు'

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణవార్త తెలిసి కింతూర్ గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఖమేనీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. సంతాప సమావేశాలు నిర్వహించారు. ఖమేనీని మానవాళికి మార్గదర్శకుడిగా చాలా మంది భావిస్తారని గ్రామస్థుడు ఒకరు తెలిపారు. హింస ఏ సమస్యకూ పరిష్కారం కాదని పేర్కొన్నాడు. అందరూ శాంతిగా ఉండాలని విజ్ఞప్తి చేశాడు.

కర్ణాటకలోని గ్రామంలో ఖమేనీ పర్యటన

అలాగే కర్ణాటక చిక్కబల్లాపూర్ జిల్లాలోని అలిపురాలో ఖమేనీ మరణంతో విషాద వాతావరణం నెలకొంది. ఆ గ్రామస్థులు ఖమేనీ మృతికి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని షియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో కన్నీళ్లు పెట్టుకున్నారు. అలాగే గ్రామంలో మూడు రోజులపాటు సంతాప దినాలు ప్రకటించి దుకాణాలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసేశారు. అన్ని రకాల వేడుకలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకున్నారు.అలిపురా జనాభా దాదాపు 30,000 కాగా, వీరిలో ఎక్కువ మంది షియా ముస్లింలే. 1986లో ఖమేనీ భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు అలిపురాను ఖమేనీ సందర్శించారు. అలా ఇరాన్‌తో అలిపురాకు బలమైన సంబంధాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఖమేనీ గౌరవార్థం ఆయన పేరిట ఓ ఆస్పత్రిని నిర్మించారు. కాగా, అలిపురాలోని అనేక కుటుంబాలు ఇరాన్‌తో ప్రత్యక్ష సంబంధాలను కొనసాగిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. కొంతమంది గ్రామస్థులు ఉన్నత విద్య, ఉపాధి కోసం ఇరాన్‌లోనే స్థిరపడ్డారని పేర్కొన్నారు.అలాగే అయతుల్లా అలీ ఖమేనీ హత్యకు వ్యతిరేకంగా పంజాబ్‌లోని లూధియానాలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి షాహి ఇమామ్ మౌలానా మొహమ్మద్ ఉస్మాన్ రెహ్మానీ నాయకత్వం వహించారు. సుప్రీం లీడర్‌కు మృతికి సంఘీభావంగా వారం రోజుల సంతాప దినాలు పాటించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నిరసనకారులు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దిష్టిబొమ్మను దహనం చేశారు. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను ప్రపంచంలోని అన్ని దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని భారత్‌లోని ఇరాన్ ఎంబసీ కోరింది. తమ నేత ఖమేనీ మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

## పశ్చిమాసియా సంక్షోభం- విమాన సర్వీసులపై కేంద్రం అలర్ట్

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై పడే ప్రభావంపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డీజీసీఏ, ఇతర భాగస్వామ్య పక్షాలతో కలిసి ప్రయాణికుల భద్రత, విమాన కార్యకలాపాల కొనసాగింపుపై కీలక ఆదేశాలు జారీ చేశారు.పశ్చిమాసియాలో గగనతల ఆంక్షలు, నోటమ్స్ (చీూూవీం) జారీ అయిన నేపథ్యంలో, ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు, రియల్‌టైమ్ సమన్వయం చేసుకునేందుకు ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఓసీఏ) తెలిపింది. కాగా, అంతర్జాతీయ సర్వీసులు నడుపుతున్న భారతీయ విమానయాన సంస్థలు ఆయా దేశాల గగనతల అడ్వైజరీలను, రూట్ ఆంక్షలను నిరంతరం పర్యవేక్షించాలని రామ్మోహన్ నాయుడు సూచించారు. అంతేకాదు ముందస్తు ప్రణాళికలు, ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ప్రోటోకాల్స్ ప్రకారం విమానాలను దారి మళ్లించడం లేదా రీ-రూటింగ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రస్తుతం దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను అపరేషనల్ అలర్ట్‌లో ఉంచారు. విమానాల మళ్లింపు, అన్‌షెడ్యూల్డ్ ల్యాండింగ్‌లు సహా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ), ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు సూచించారు. గ్రౌండ్ హ్యాండ్లింగ్, పార్కింగ్ బేస్, ఇమ్మిగ్రేషన్ సపోర్ట్, క్రూ లాజిస్టింక్స్ విషయంలో విమానయాన సంస్థలతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.

ఇక విదేశాల్లో ఉన్న భారత పౌరులు, విమానయాన సంస్థల అత్యవసరాల కోసం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పౌర విమానయాన శాఖ నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. మరోవైపు ప్రయాణికులు తగు సమాచారం కోసం నిరంతరం విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. అలాగే విమానాల జాప్యం, రద్దు మొదలైన వాటి గురించి ప్రయాణికులకు ముందుగానే సమాచారం అందించాలని ఆయా విమానయాన సంస్థలకు స్పష్టం చేసింది.పశ్చిమాసియాలో ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికాల మధ్య భీకరంగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, సిబ్బంది భద్రత రీత్యా ఎయిర్ ఇండియా తన విమాన సర్వీసులన్నింటినీ నిలిపివేసింది. మరోవైపు దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్-ఖైమా నగరాలకు విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఇండిగో తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది.వాస్తవానికి భారత్‌తోపాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి.

# మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం: నితిన్ నబీన్

: అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్‌ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్‌లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు.ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్ ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబిలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్ఐఆర్ పూర్తి చేసిన తర్వాత బంగాల్ ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

"వాస్తవానికి ఓటర్ జాబితా నుంచి తొలగించబడిన వారంతా చొరబాటుదారులే. వారు అసలైన పౌరులకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలను, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా అనుభవిస్తున్నారు. పైగా వాళ్లు దేశభద్రతకు ముప్పుగా పరిణమించారు. మమతా బెనర్జీ అక్రమ చొరబాటుదారుల కోసం నకిలీ పత్రాలు



సృష్టించి రక్షణ కల్పించారు. కానీ ఇప్పుడు మనం (బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి) కేవలం చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమి వేయడమే కాకుండా, బంగాల్‌లోని అభివృద్ధిని పరుగులు పెట్టించే ఒక నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని స్థాపించాల్సిన అవసరం ఉంది."- నితిన్ నబీన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు

మమతా ఓటు బ్యాంక్ రాజకీయం'మమతా బెనర్జీ ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులను కాపాడుకోవడం కోసం కోర్టులకు పరుగులు తీశారు. ఎందుకంటే వారే ఆమె పార్టీకి ఓటు బ్యాంక్. కానీ రాష్ట్రంలో మహిళలు అవమానాలకు గురవుతుంటే మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు' అని నితిన్ ఆరోపించారు.

చొరబాటుదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'బంగాల్ నుంచి మిమ్మల్ని తరిమేసే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.ఏకంగా 63.66 లక్షల ఓటర్ల తొలగింపు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ శనివారం అధికారిక గణాంకాలు విడుదల చేసింది. గతేడాది నవంబర్‌లో ప్రారంభించిన ఎస్ఐఆర్ ద్వారా 63.66 లక్షల ఓటర్ల పేర్లను (మొత్తం ఓటర్లలో 8.3 శాతం) తొలగించామని స్పష్టం చేసింది. దీనితో రాష్ట్ర ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు చేరింది. 2002 తరువాత జరిగి ఈ భారీ ప్రక్షాళనలో మరో 60.06 లక్షల మంది ఓటర్లను అండర్ అడ్జుడికేషన్ విభాగంలో ఉంచారు. వీరి అర్హతపై మరికొన్ని వారాల్లో న్యాయ విచారణ జరగనుంది. ఇది నియోజకవర్గాల స్థాయి సమీకరణాలను మరింత మార్చే అవకాశం ఉంది. 2025 డిసెంబర్ 16న ప్రచురించిన ముసాయిదా జాబితాలో మరణం, వలసలు, నకిలీ నమోదులు, ఆచూకీ లేని కారణాలతో 58 లక్షల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారు. కాగా తాజా విచారణ, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫారమ్-7 ద్వారా మరో 5.46 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేశారు. అంటే మొత్తంగా 63.66 లక్షల పేర్లను అధికారికంగా తొలగించారు.

# వార్ వన్‌సైడ్ అంటున్న అమెరికా.. ఇరాన్‌కు బలమెంత?

పశ్చిమాసియా భగ్గుమంటోంది. అమెరికా, ఇజ్రాయెల్ ఒకవైపు.. ఇరాన్ ఒక్కటీ ఒకవైపు నిలబడి నిప్పుల వర్షం కురిపిస్తున్నాయి. అమెరికాకు వత్తాసు పలుకుతున్న దేశాల్లో సైతం దట్టమైన యుద్ధ మేఘాలు. ప్రస్తుతానికి ఎవరిది పైచేయి అనేది చెప్పలేం కానీ, సైనికపరంగా ఎవరి సత్తా ఎంత అనే లెక్క మాత్రం క్లియర్‌గా ఉంది. అమెరికా అంటున్నట్టు వార్ వన్‌సైడా లేక.. టూ సైడా.. ఎవరి స్టామినా ఎంతో ఒక్కసారి బేరీజు వేద్దామా?

పశ్చిమాసియా భగ్గుమంటోంది. అమెరికా, ఇజ్రాయెల్ ఒకవైపు.. ఇరాన్ ఒక్కటీ ఒకవైపు నిలబడి నిప్పుల వర్షం కురిపిస్తున్నాయి. అమెరికాకు వత్తాసు పలుకుతున్న దేశాల్లో సైతం దట్టమైన యుద్ధ మేఘాలు. ప్రస్తుతానికి ఎవరిది పైచేయి అనేది చెప్పలేం కానీ, సైనికపరంగా ఎవరి సత్తా ఎంత అనే లెక్క మాత్రం క్లియర్‌గా ఉంది. అమెరికా అంటున్నట్టు వార్ వన్‌సైడా లేక.. టూ సైడా.. ఎవరి స్టామినా ఎంతో ఒక్కసారి బేరీజు వేద్దామా?

51 దేశాల్లో 128 సైనిక స్థావరాలున్న అమెరికా.. ఆయువుపట్టు మాత్రం పశ్చిమాసియానే. దాదాపు సగం మిలిటరీ పవర్‌ని ఇక్కడే మోహరించింది.

పశ్చిమాసియాలో అమెరికాకు దాదాపు 40వేల మంది సైనికులున్నారు. ఇరాన్‌పై ఎప్పటికైనా విరుచుకుపడే అవసరం వస్తుందన్న ఉద్దేశంతో ఇటీవలే సైనికశక్తిని పెంచుకుంటూ వచ్చింది అమెరికా.

ముఖ్యంగా ఖూూ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్, ఖూూ అబ్రహాం లింకన్.. ఈ రెండు ప్లేన్ క్యారియర్లు ఆయా ప్రాంతాలకు తరలించింది. అబ్రహాం లింకన్, జెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌లలో వీటిలో ఎఫ్-18 ఫైటర్ జెట్‌లు, ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలు, ఈ-2 ముందస్తు హెచ్చరికల ఇచ్చే విమానాలు, రవాణా విమానాలు మొహరించాయి.

పశ్చిమాసియాలో అమెరికాకు 8 పర్మనెంట్ క్యాంపులు, 11 తాత్కాలిక సైనిక కేంద్రాలు ఉన్నాయి. ప్రత్యర్థులు ఎయిర్‌స్ట్రైక్స్ చేసినప్పుడు పసిగట్టడానికి థాడ్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అక్కడెప్పుడూ సిద్ధంగా ఉంటాయి.

అమెరికా ఏయే మిత్రదేశాలను మిలిటరీ పరంగా ఎలా వాడుకుంటోందో చూద్దాం.



**బహ్రెయిన్:**

బహ్రెయిన్ సిటీ అల్ జుఫెయిర్‌లో అమెరికా నౌకాదళం ఫిఫ్త్ ఫ్లీట్ హెడ్‌క్వార్టర్స్ ఇక్కడే ఉంది. వెస్టేసియాలో అమెరికా నేవీ యాక్టివిటీస్‌కి ఇదే కీలక స్థావరం. నాలుగు యుద్ధనౌకలు, రెండు సైనిక సరకు రవాణా నౌకలు ఇక్కడ ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. బహ్రెయిన్‌లో 9 వేల మంది అమెరికన్ సైనికులు ఉండొచ్చు.

**ఖతార్:**

రాజధాని దోహా వెలుపలుండే అల్ ఉదైద్ స్థావరం. అమెరికా సెంట్రల్ కమాండ్‌కు ప్రధాన కార్యాలయం. ఇక్కడ10 వేల మంది అమెరికన్ సైనికులు మోహరించారు. నిఘా విమానాలు, ఫైటర్ జెట్‌లకు ఇంధనం నింపే వ్యవస్థ కూడా ఉంటుంది.

**కువైట్:**

కువైట్ దేశంలో అమెరికాకు చాలా స్థావరాలే ఉన్నాయి. కీలకమైన క్యాంప్ ఆరిఫ్‌జాన్. ఇరాక్ సరిహద్దుకు 40 కిలోమీటర్ల దూరంలో అలీ అల్ సలేం స్థావరం ఉంది. ఇరాక్, సిరియాలో మోహరించే సైనికులకు ఇది విడిది కేంద్రం.

**యూఏఈ:**

యూఏఈ రాజధాని అబుదాబికి దక్షిణాన ఉన్న అల్ దఫ్రా వైమానిక స్థావరాన్ని యూఏఈ ఉ అమెరికా ఉమ్మడిగా ఉపయోగించుకుంటాయి. ఇక్కడ అమెరికాకు 10 విమాన స్క్వాడ్రన్లు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు ఉన్నాయి. దుబాయ్‌లోని జెబెల్ అలీ పోర్ట్‌లో కూడా అమెరికా యుద్ధ విమానాలు ల్యాండయ్యే సదుపాయం ఉంది.

**ఇరాక్:**

ఇరాక్ రాజధాని బాగ్దాద్, ఉత్తర కుర్దిష్ ప్రాంతంలో అమెరికాకు చెందిన 2,500 మంది సైనికులు ఉన్నారు. అపాచి పోరాట హెలికాప్టర్లు, చినూక్, నిఘా విమానాలున్నాయి. కుర్దిస్థాన్‌లోని ఎర్బిల్ వైమానిక స్థావరంలో అమెరికా, దాని మిత్రదేశాలకు రెగ్యులర్‌గా ట్రెయినింగ్ జరుగుతుంది.

**సౌదీ అరేబియా:**

ఇక్కడ కూడా రెండున్నరవేల మంది అమెరికా సైనికులు ఉండొచ్చని అంచనా. రియాద్ సమీపంలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌లో పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, థాడ్ వ్యవస్థల్లో వీళ్లు పనిచేస్తుంటారు.

**ఇజ్రాయెల్:**

ఇక, అమెరికా జిగ్రీ దోస్త్ ఇజ్రాయెల్ విషయానికొచ్చేద్దాం. ఇప్పుడు ఇజ్రాయెల్ కోసమే అమెరికా ఇంతటి యుద్ధానికి దిగింది. ఇంతకీ ఇజ్రాయెల్ స్టామినా ఎంతో చూద్దాం. సంఖ్యాపరంగా ఇరాన్‌తో పోలిస్తే ఇజ్రాయెల్ సైనికశక్తి తక్కువే. కానీ, మెరుపు వేగంతో బలగాలను మోహరించగల సత్తా ఉంది ఇజ్రాయెల్‌కి. 1.7 లక్షల మంది సైనికులు, అత్యవసర సమయాల్లో రంగంలో దిగడానికి 4.65 లక్షల మంది రిజర్వ్ ఆర్మీ ఇజ్రాయెల్ సొంతం.

ఇజ్రాయెల్ దగ్గర ఎఫ్-16, ఎఫ్-35 లాంటి 600 పవర్‌ఫుల్ ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లు ఉన్నాయి. అత్యంత కచ్చితత్వంతో దాడి చేయగల సామర్థ్యం, నెట్‌వర్క్ ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ బలం.ఇజ్రాయెల్ నేవీలో దాదాపు 100 యుద్ధ నౌకలు, ఆరు సబ్‌మెరైన్లు, 7 కార్వెట్‌లు, గస్తీ నౌకలు ఉన్నాయి. కోస్ట్‌ని నిరంతరం కాపాడుకుంటాయి.

ఇవి కాకుండా ఇజ్రాయెల్ దగ్గర ఐరన్ డోమ్, డేవిడ్ స్లింగ్, యారో, థాడ్ క్షిపణి రక్షణ వ్యవస్థలున్నాయి. 90కి పైగా అణ్వాస్త్రాలు ఎమర్జెన్సీ కోసం దాచిపెట్టుకుంది ఇజ్రాయెల్. ఇంత శక్తివంతమైన అమెరికా, ఇజ్రాయెల్ కలిసి పోరాడుతోంది ఇరాన్ మీద. మరి ఇరాన్ కంట్రీకి తిరగబడే స్తోమత ఉన్నట్టా లేనట్టా? అదీ చూద్దాం.ఏకంగా 6.1 లక్షల మందితో బలంగా ఉంది ఇరాన్ సైన్యం. వేల మంది రిజర్వు, పారామిలటరీ దళాలు రెడీ టు ఫైట్ అంటున్నాయి.ఇరాన్ దగ్గర దాదాపు 2వేల యుద్ధ ట్యాంకులు, వేలాది సాయుధ శకటాలు ఉన్నాయి.1,500 మూవబుల్ రాకెట్ లాంచర్లు, 3 వేలకుపైగా బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు అంచనా.వీటికితోడు 2లక్షల మందితో కూడిన ఫుల్లీ ట్రెయిన్డ్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ ఇరాన్ దేశానికి పక్కా బలం.ఇరాన్ ఎయిర్‌ఫోర్స్‌లో 551 విమానాల ఫ్లీట్ ఉంది. కాకపోతే వీటిలో పాతవే ఎక్కువ.ఇరుకైన సముద్ర మార్గాల్లో కూడా కౌంటర్ ఎటాక్ చేయడం ఇరాన్ యుద్ధనౌకల ప్రత్యేకత. వీటన్నిటికంటే ఇరాన్‌కు ఉన్న బలమైన ఆయుధం ఏంటంటే.. వాళ్ల దగ్గరున్న 6వేల నౌకాదళ మందుపాతరలు. వీటిని గనుక పేలిస్తే హోర్ముజ్ జలసంధి తాత్కాలికంగా మూసుకుపోతుంది.

## అబ్రహాం లింకన్‘పై ఇరాన్ దాడి... అంతా వట్టిదేనన్న అమెరికా సెంట్రల్ కమాండ్



**యూఎస్‌ఎస్ అబ్రహాం లింకన్‌పై దాడి చేశామన్న ఇరాన్**

**ఇరాన్ ప్రకటనను ఖండించిన అమెరికా సెంట్రల్ కమాండ్**


**క్షిపణులు నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని స్పష్టీకరణ**

**మా ఆపరేషన్స్ యథాతథంగా కొనసాగుతున్నాయని వెల్లడి**

ఇరాన్ అగ్రనేత ఖమేనీ మరణానంతరం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ప్రతీకార చర్యల్లో భాగంగా అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక ‘యూఎస్‌ఎస్ అబ్రహాం లింకన్‘పై దాడి చేశామంటూ ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా సైన్యం తీవ్రంగా ఖండించింది. ఇరాన్ ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) చేసిన ఈ ప్రకటనలో ఏమాత్రం వాస్తవం లేదని, అది పచ్చి అబద్ధమని అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) స్పష్టం చేసింది.తమ అగ్రనేత మరణానికి ప్రతీకారంగా అమెరికా యుద్ధ నౌకపై నాలుగు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేశామని ఇరాన్ ప్రచారం చేసుకుంది. అయితే, దీనిపై స్పందించిన అమెరికా సైన్యం ఓ ఫ్యాక్ట్ చెక్ విడుదల చేసింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు అబ్రహాం లింకన్ నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని, నౌకకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని తేల్చి చెప్పింది. ఇరాన్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తోందని అమెరికా మండిపడింది.

తమ నౌక పూర్తిగా సురక్షితంగా ఉందని, ఎప్పటిలాగే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును ఎదుర్కోవడానికి, అమెరికా పౌరులను రక్షించడానికి తాము చేపట్టిన ఆపరేషన్లలో భాగంగా.. అబ్రహాం లింకన్ నుంచి యుద్ధ విమానాలు యథావిధిగా నింగిలోకి ఎగురుతున్నాయని స్పష్టం చేసింది. ఇరాన్ దాడులను, బెదిరింపులను తిప్పికొట్టేందుకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని పేర్కొంది.

## పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు... ఇండిగో 350 సర్వీసులు రద్దు




పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణల కారణంగా పశ్చిమ ఆసియా గగనతలాన్ని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా విమాన రాకపోకలు స్తంభించాయి. ఆదివారం నాటికి భద్రతా కారణాల దృష్ట్యా సుమారు 700కు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు విమానయాన వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరికొన్ని విమానాలను సురక్షిత ప్రాంతాల మీదుగా దారి మళ్లించారు. అంతర్జాతీయ విమానయానానికి కీలకమైన పశ్చిమ ఆసియా గగనతలంపై ఆంక్షలు విధించడంతో ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం పడింది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన గల్ఫ్ హబ్‌లలో విమాన సర్వీసుల షెడ్యూళ్లు తారుమారయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై ఆంక్షలు ఉండటంతో విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నాయి.ముఖ్యంగా గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ విమానయాన సంస్థలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రముఖ సంస్థ ఇండిగో రానున్న మూడు రోజుల వ్యవధిలో ఏకంగా 350కి పైగా విమానాలను రద్దు చేసింది. మార్చి 1న 166, మార్చి 2న 162, మార్చి 3న 43 విమానాలను రద్దు చేసినట్లు సమాచారం. ఇది ఆ సంస్థ సాధారణ ఆపరేషన్లలో సుమారు 7 నుంచి 8 శాతంగా ఉంది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా భద్రతా సూచనల మేరకు పలు సర్వీసులను రద్దు లేదా దారి మళ్లించాయి.

ప్రపంచవ్యాప్తంగా ఎమిరేట్స్, లుఫ్తాన్సా వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ షెడ్యూళ్లను మార్చుకున్నాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాలను తప్పించి, సుదీర్ఘమైన రూట్లలో విమానాలను నడుపుతుండటంతో ప్రయాణ సమయంతో పాటు ఇంధన వినియోగం భారీగా పెరిగింది. ఇది ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విమానయాన రంగానికి అదనపు భారంగా మారింది. పరిస్థితి సద్దుమణిగితే తప్ప విమాన సర్వీసులు సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని నిపుణులు అంటున్నారు.

# భారత రూపాయి విలువ: రూ.100

# ఇజ్రాయెల్- ఇరాన్‌కి వెళితే ఎంత విలువ చేస్తుంది ?




ముడి చమురు ధరల పెరుగుదల పెట్రోల్ పంపులకే పరిమితం కాదు. దీని తీవ్ర ప్రభావం భారతదేశ ఆర్థిక వ్యవస్థ అంతటా కనిపిస్తుంది. దిగుమతులు పెరగడం వల్ల భారత కరెన్సీపై ఒత్తిడి పెరుగుతుంది. మధ్యప్రాచ్యంలో పరిస్థితి దిగజారినప్పుడల్లా, అభివృద్ధి చెందుతున్న దేశాలు దీని భారాన్ని భరిస్తాయి. అందువల్ల, యుద్ధంలో ఉన్న దేశాలలో మన కరెన్సీ స్థానాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇరాన్‌తో పోలిస్తే భారత రూపాయి చాలా బలంగా ఉంది.ప్రపంచంలో దేశాల కరెన్సీల మధ్య మార్పిడి (ఎక్స్ఛేంజ్ రేట్స్) ప్రతి రోజు మారుతూ ఉంటుంది. ప్రస్తుతం ఇరాన్ నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన ప్రాణాంతక దాడుల తర్వాత పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఆపరేషన్ ఫతా-ఎ-ఖైబర్‌ను ప్రారంభించింది. ఈ వివాదం సాధారణ భారతీయుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ప్రపంచ ముడి చమురు సరఫరాకు ప్రధాన మార్గమైన హోర్ముజ్ జలసంధి ఇప్పుడు తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఈ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు అమాంతం పెరుగుతాయి. భారతదేశం తన చమురు అవసరాలలో ఎక్కువ భాగాన్ని మధ్యప్రాచ్యం నుండి కొనుగోలు చేస్తుంది. చమురు ధరలు పెరగడం వల్ల దేశంలో పెట్రోల్, డీజిల్ చాలా ఖరీదైనవిగా మారతాయి. దీని వలన అన్ని ముఖ్యమైన వస్తువుల ధరలు పెరుగుతాయి.

ముడి చమురు ధరల పెరుగుదల పెట్రోల్ పంపులకే పరిమితం కాదు. దీని తీవ్ర ప్రభావం భారతదేశ ఆర్థిక వ్యవస్థ అంతటా కనిపిస్తుంది. దిగుమతులు పెరగడం వల్ల భారత కరెన్సీపై ఒత్తిడి పెరుగుతుంది. మధ్యప్రాచ్యంలో పరిస్థితి దిగజారినప్పుడల్లా, అభివృద్ధి చెందుతున్న దేశాలు దీని భారాన్ని భరిస్తాయి. అందువల్ల, యుద్ధంలో ఉన్న దేశాలలో మన కరెన్సీ స్థానాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇరాన్‌తో పోలిస్తే భారత రూపాయి చాలా బలంగా ఉంది.కరెన్సీ పోలికల విషయానికి వస్తే భారతదేశం స్థానం ఇరాన్ కంటే ఎక్కువ బలంగా ఉంది. ఇరాన్ అధికారిక కరెన్సీ ఇరానియన్ రియాల్. ఇది అంతర్జాతీయ మార్కెట్లో చాలా తక్కువ విలువను కలిగి ఉంది. ప్రస్తుత డేటా ప్రకారం, కేవలం ఒక భారతీయ రూపాయి దాదాపు 463 ఇరానియన్ రియాల్స్‌కు సమానం.ఈ భారీ వ్యత్యాసాన్ని ఒక సాధారణ ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చు. ఈరోజు ఒక భారతీయుడు ఇరాన్‌కు వెళితే, అతను లేదా ఆమె ప్రతి 100 రూపాయలకు సుమారు 46,300 ఇరానియన్ రియాల్స్ అందుకుంటారు. అదే సమయంలో, వెయ్యి రూపాయలు ఇరానియన్ కరెన్సీగా మార్చబడితే, ఈ మొత్తం 463,000 రియాల్స్ అవుతుంది.మరోవైపు, ఇజ్రాయెల్ ఆర్థిక పరిస్థితి, కరెన్సీ పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని ప్రదర్శిస్తాయి. ఇజ్రాయెల్ కరెన్సీ, న్యూ షెకెల్, భారత రూపాయి కంటే గణనీయంగా బలంగా ఉంది. ప్రస్తుత మారకపు రేటు ప్రకారం, ఒక భారతీయుడు ఒక ఇజ్రాయెల్ న్యూ షెకెల్ కొనడానికి దాదాపు 29 రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అమెరికాకు సన్నిహిత మిత్రదేశంగా పరిగణించబడే ఇజ్రాయెల్ బలమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది.ఎవరైనా ఇజ్రాయెల్ కు తమ భారతీయ రూపాయలను ఇజ్రాయెల్ కరెన్సీకి మార్చుకోవడానికి వెళితే, వారు నిరాశ చెందాల్సి వస్తుంది.. 100 భారతీయ రూపాయలు ఖర్చు చేస్తే 3.44 ఇజ్రాయెల్ న్యూ షెకెల్స్ మాత్రమే వస్తాయి. అదేవిధంగా, ఎవరైనా 1000 రూపాయలు మార్చుకోవడానికి వెళితే, వారికి 34.48 ఇజ్రాయెల్ న్యూ షెకెల్స్ మాత్రమే వస్తాయి.

# కూతురుకు దగ్గరుండి సైనిక శిక్షణ.. 13ఏళ్ల కూతురుకు కిమ్ పట్టాభిషేకం చేస్తారా.. ?

కూతురుకు దగ్గరుండి సైనిక శిక్షణ.. 13ఏళ్ల కూతురుకు కిమ్ పట్టాభిషేకం చేస్తారా.. ? రాజు స్థానంలో యువరాజు.. వారసుడు లేకుంటే కూతురే యువరాణి. అలనాటి రాజుల చరిత్ర ఇప్పటికీ వుందా?! ఓ చిన్నారి మహారాణి నార్త్ కొరియాను శాసించే వేళాయిందనే ప్రచారం జోరందుకుంది. కానీ ఈ మ్యాటర్‌పై కిమ్ కిమ్మనడంలేదు. కానీ సౌత్ కొరియాలో మాత్రం నార్త్ కొరియా చిన్నారి మహారాణి ముచ్చటే హాట్ టాపిక్‌గా మారింది.నార్త్ కొరియా సుప్రీం ఏం చేసినా ఓ సంచలనమే. తన కూతురికి నార్త్ కొరియా పగ్గాలు అందించబోతున్నాన్నడనే చర్చ ఇప్పుడు సన్సేషన్‌గా మారింది. కిమ్.. తన 13 ఏళ్ల కూతురు కిమ్ -జు-యే తన వారసురాలిగా ఖరారు చేశారన్న చర్చ ప్రపంచ వ్యాప్తంగా మొదలైంది. అధికారిక, సైనిక సహా పలు ముఖ్య కార్యక్రమాల్లో కిమ్‌తో పాటు ఆయన కూతురు పాల్గొంటున్నారు. దాంతో ఆమెకు త్వరలోనే పట్టాభిషేకం చేస్తారనే టాక్ పీక్స్‌కు వెళ్లింది. మరి తండ్రి బాటలో కిమ్ జూ-యేకు నాలుగో తరం వారసత్వం దాదాపు ఖరారైందనే ప్రచారం జోరందుకుంది.కొద్దిరోజులుగా ఉత్తర కొరియాలో కిమ్ వారసత్వంపై జోరుగా చర్చ జరుగుతుంది. ఇటీవల అధికారిక కార్యక్రమాలకు కిమ్ తన వెంట ఆయన కూతురును కూడా తీసుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో తన వారసురాలిగా తీర్చిదిద్దేందుకు జూ యే కు కిమ్ శిక్షణనిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. లేటెస్ట్‌గా ప్రొఫెషనల్ షూటర్ లాగా జూ యే రైఫిల్ పట్టుకుని గురిచూస్తున్నట్లు ఓ ఫొటో అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఉత్తర కొరియా తదుపరి బాస్ ఈమేనా అనే సందేహాలు జోరు అందుకున్నాయి..! ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ రాజధానిలో సైనిక కవాతును వీక్షించారు. కవాతు సందర్భంగా, దేశ సైనిక సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని, ముఖ్యంగా దాని అణ్వాయుధ కార్యక్రమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. తన భద్రతకు ముప్పు వాటిల్లితే దక్షిణ కొరియాను పూర్తిగా నాశనం చేస్తానని కిమ్ జోంగ్ ఉన్ బెదిరించాడు. అమెరికాతో చర్చలకు తలుపులు తెరిచి ఉంచినట్లు కూడా ఆయన ప్రకటించారు. కవాతు సందర్భంగా కిమ్ కుమార్తె జు యే ఆయనతో పాటు వెళ్లారు.ఈ సందర్భంగా సైనిక అధికారులకు కిమ్ జోంగ్ ఉన్ కొత్త తరం స్నిపర్ రైఫిళ్లను కానుకగా అందజేశారు. ఈక్రమంలో ఒక అవుట్‌డోర్ షూటింగ్ రేంజ్‌లో, జూ యే స్కోప్‌తో గురి చూస్తూ తుపాకీని పేలుస్తున్న ఫొటోలు బయటికొచ్చాయి.. అంతేకాక తండ్రి తరహాలోనే లెదర్ జాకెట్ కూడా ధరించారు. ఇది ఆ దేశంలో అధికారం, వారసత్వానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీంతో కిమ్ తర్వాత పాలనా బాధ్యతలను ఆయన కూతురు చేపడతారని ప్రచారం జరుగుతోంది. ఇదిలావుంటే, బుధవారం (ఫిబ్రవరి 25) రాజధాని ప్యోంగ్యాంగ్‌లోని కిమ్ ఇల్ సంగ్ స్క్వేర్ గుండా 14,000 మంది సైనికులు కవాతు చేశారని ఉత్తర కొరియా రాష్ట్ర మీడియా పేర్కొంది. ఫైటర్ జెట్‌లు తలపైకి గర్జిస్తూ, ఫ్లడ్ లైట్ల వెలుగులో సైనికులు కవాతు చేశారు. కవాతులో ట్యాంకులు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (×జదీవీ) సహా ఇతర ఆయుధాలు లేవు. కవాతులో కిమ్ పాలన సాధారణంగా కవాతుల్లో దాని అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను ప్రదర్శించి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.ఈ క్రమంలోనే 13ఏళ్ల కిమ్ టీనేజ్ కుమార్తె జు యే, తన తండ్రితో కలిసి కవాతులో ప్రముఖంగా కనిపించింది. కిమ్ ఆమెను తన వారసురాలిగా పేర్కొంటారని భావిస్తున్నారు. దక్షిణ కొరియా జు యే వారసుడి గురించి పదేపదే ఊహాగానాలు చేస్తోంది. అయితే, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే పాలక పార్టీ కాంగ్రెస్ ముగింపులో కిమ్ తన వారసురాలిగా కూతురిని ప్రకటిస్తారని భావించారు. కానీ ఆమోద ముద్ర వేయలేదు

ఇదిలావుంటే, కిమ్‌కు ముగ్గురు సంతానం. వారిలో రెండో కుమార్తెనే 13 ఏళ్ల కిమ్ జు యే. ఉత్తర కొరియాలో ఎప్పటి నుంచో కుటుంబ పాలన ఉంది. కిమ్ కూడా వారసత్వంగానే పగ్గాలు చేపట్టారు. 13 ఏళ్లకే రాజ్యాధికారం ఎలా సాధ్యం? అనే ప్రశ్నలకు తావులేదు. కిమ్ తలచుకుంటే అయిపోవాల్సిందంతే. వర్కర్స్ పార్టీ నిబంధనల ప్రకారం మెంబర్ కావాలంటే కనీసం 18 ఏళ్లు నిండాలి. అందుకే డైరెక్ట్‌గా సుప్రీం పోస్ట్ కాకుండా , పార్టీ సెంట్రల్ కమిటీకి ఆమెను సెక్రటరీగా అపాయింట్ చేస్తారని.. ఆతరువాత పూర్తిస్థాయిలో వారసత్వ పగ్గాలు అప్పగించేలా కిమ్ పకడ్బందీ ప్లాన్ చేశాడనే చర్చ జరుగుతోంది.





# సాంబార్ పాలిటిక్స్: తమిళపార్టీల తొక్కిసలాట.. పిచ్చెక్కిస్తున్న దళపతుల కొట్లాట!




బెంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి.. మొత్తం ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ షురువైంది. మార్చిలో షెడ్యూల్, ఏప్రిల్, మేనెలల్లో పోలింగ్.. జూన్ నెలకల్లా కొత్త ప్రభుత్వాలు కొలువుతీరతాయి. పిల్ల రాష్ట్రం పాండిచ్చేరిని పక్కకుబెడితే మిగతా నాలుగు రాష్ట్రాలకూ ఇది హైటైమ్. కానీ, ఒక్కటి గమనించారా? దేశం మొత్తం ఆ ఒక్క తమిళనాడు వైపే మేజర్‌గా ఫోకస్ చేసింది. ఆ రేంజ్‌లో ఉంది అక్కడ పొలిటికల్ డెన్సిటీ. పాత పార్టీల్లో చీలికలు, ఊహలకందని చేరికలు, కొత్త పార్టీల పెడబొబ్బలు.. ఎవ్వరి పులిహోర వాళ్లు కలుపుకుంటున్నారు. మొత్తానికి అక్కడో పెద్ద ఇలాఖతా మాఫియా నడుస్తున్నట్టుంది.

2016 డిసెంబర్‌లో పురచ్చితలైవి జయలలిత మరణం.. అమ్మ శకం ముగిసి, చీలికలు పేలికలుగా మారి, పతనం దిశగా అన్నాడీఎంకే పయనం..

కొత్త జెండా టీవీకే జననం.. సినిమాటిక్ పాలిటిక్స్‌కి మళ్లీ ఊపొచ్చినట్టే వచ్చి.. టోటల్ అరవ పొలిటికల్ పిక్చర్‌లో కలకలం.. కొత్తకొత్త ట్విస్టులతో ద్రవిడ రాజకీయమంతా కలగాపులగం. ఔను, అల్పపీడనం పుట్టి, వాయుగుండంగా మారి ఉప్పెనై ముంచెత్తుతోంది తమిళనాట పొలిటికల్ తుఫాన్.

నా డబ్బు నాకే అంటూ కోర్టులో గెలిచిన 10 ఏళ్ల కొడుకు

1967 తర్వాత అంటే, దాదాపు అరవై ఏళ్లుగా తమిళనాడులో ద్రవిడ రాజకీయాలదే ఆధిపత్యం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు మారిమారి పవర్లోకొచ్చేవి. పెరియార్ భావజాలంతో 'ద్రవిడ మోడల్ ఆఫ్ కమ్యూనలిజం'తో పుట్టిన ఆ రెండు ప్రాంతీయ పార్టీలదే తిరుగులేని హవా. బైటి పార్టీలు తమిళనాడు వైపు చూడాలంటేనే జడుసుకునేవి. జాతీయ పార్టీలైతే దశాబ్దాల తరబడి తోకపార్టీలుగానే మిగిలిపోయిన బాపతు. పదేళ్ల కిందటిదాకా తమిళనాట ఎలక్టోరల్ గ్రౌండ్‌లో ఉన్న పిచ్చ క్లారిటీ ఇది. ఇప్పుడైతే ఆ క్లారిటీ మిస్సయిందా? ఎందుకంటే.. ఇటు పురచ్చితలైవి జయలలిత, అటు కలైజ్ఞర్ కరుణానిధీ అక్కడ రెండేరెండు కటౌట్లుండేవి. పురచ్చితలైవి మరణం తర్వాత.. పడుతూలేస్తూ ఆయాసపడుతున్న అన్నాడీఎంకే.. తమ పురానా దోస్త్ బీజేపీని మళ్లీ కలుపుకుని లేచినిలబడే సాహసం చేస్తోంది. సరిగ్గా ఇక్కడే కొత్తగా చేరిన కలర్‌ఫుల్ అండ్ పాపులర్ కటౌట్ పేరు దళపతి విజయ్. కాసేపు ముఖాముఖి పోరు అని, మరికాస్సేపు ట్రయాంగిల్ ఫైట్ అని షేపులు మార్చుకుంటూ పోతున్న సాంబార్ పాలిటిక్స్‌లో పూటకో మసాలా యాడవుతోంది. పులిహోర పొట్లంలా మారింది. లేటెస్ట్ డెవలప్‌మెంట్ ఏంటంటే.. మాజీ సీఎం పన్నీర్ సెల్వం శత్రుపార్టీ డీఎంకేలో చేరడం. స్టాలిన్‌తో చేతులు కలపడం.

జయలలిత జైలుకెళ్లినప్పుడు, ఆమె కుర్చీని భర్తీ చేసిన శాల్తీగా పన్నీర్‌సెల్వంకి పెద్ద క్రెడిటే ఉంది. ఆమె చెప్పినా చెప్పకపోయినా పార్టీలో నంబర్‌టూగా చెలామణి అయ్యారు ఓపీఎస్. కట్ చేస్తే.. ఇప్పుడు డీఎంకే కండువా కప్పేసుకున్నాడు. ముఖ్యమంత్రి స్థాయి నాయకులు పార్టీ ఫిరాయించి, తోచినచోటకు వలస వెళ్లడం కొత్తేమీ కాకపోయినా, తమిళనాట పన్నీర్‌సెల్వం చేసిన జంప్ మాత్రం.. ఖతర్నాక్ అనే చెప్పొచ్చు.

అన్నాడీఎంకేలో ఓపీఎస్ ఎంతటి విశ్వాసపాత్రుడో తెలియాలంటే జార్ఖండ్ ఎగ్జాంపుల్‌ని చెప్పుకోవాల్సిందే. హేమంత్ సొరెన్ జైలుకెళ్లినప్పుడు సీనియర్ నేత చంపాయ్ సొరెన్‌ని సీఎంగా కూర్చోబెడితే, జైలునుంచి తిరిగొచ్చిన తర్వాత అడ్డం తిరిగి, కుర్చీని వాటేసుకున్నాడాయన. పన్నీర్ సెల్వం మాత్రం జయలలిత ఫోటోను పక్కన పెట్టుకుని పాలించి, ఆమె వచ్చిన తర్వాత బంగారుపళ్లెంలో సీఎం సీటును తిరిగిచ్చారు. అంతటి మోస్ట్ లాయలిస్ట్ ఇప్పుడు డీఎంకేలోకి గెంతేయడాన్ని ఎలా చూడాలి? కోటిన్నర సభ్యత్వాల బలంతో ఉన్న పార్టీ అని, ఎంజీఆర్, జయలలిత ఫోటోలే ఓట్లు కురిపిస్తాయని, ఒక్క పన్నీర్‌సెల్వం పోతే తమ ఓటు బ్యాంకుకొచ్చిన లోటేమీ లేదని వాళ్లు చెప్పుకున్నా.. దీన్ని ఎండ్ ఆఫ్ ఏడిఎంకే అని డిసైడ్ చేస్తున్నారు పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్.

జయలలిత మరణించినప్పుడు అమ్మ పార్టీ నిలువునా చీలింది. అప్పట్లో శశికళ, పళనిస్వామి ఒకవైపు, పన్నీర్‌సెల్వం మరోవైపు నిలబడ్డారు. కానీ, బీజేపీ జోక్యం చేసుకుని పళనిస్వామినీ, పన్నీర్‌సెల్వంని కలిపి, అన్నాడీఎంకేకి ఊపిరి పోసింది. త్రూూ ప్లస్ జూూ బెటర్ ఈక్వేషన్ ఔతుందని, తమకూ ఊతంగా ఉంటుందని ఆశపడింది. కానీ, ఒకే పార్టీలో రెండు పవర్‌సెంటర్లు కలిసుండడం ప్రాక్టికల్‌గా వర్కవుట్ కాదు. పైగా, పన్నీర్‌సెల్వంతో పోలిస్తే పళనిస్వామే బెటరనేది కమలం పార్టీ అంచనా. అనుకున్నదే జరిగింది. పార్టీలో కరివేపాకులా మారిపోయిన పన్నీర్ సెల్వం వేరే మార్గం లేక డీఎంకేలో చేరిపోయారు. శత్రుపక్షంలోని ఒక పవర్‌సెంటర్‌ను లాగేసిన స్టాలిన్‌వైపే ఎడ్వాంటేజ్ ఉన్నట్టు. పోటీలో గట్టిగా నిలబడాలంటే, అన్నాడీఎంకేని మళ్లీ నిటారుగా నిలబెట్టాలంటే ఇప్పుడు బీజేపీ ఏ పాచిక వేస్తుంది అనేది బిగ్గెస్ట్ క్వశ్చన్.

జబర్దస్త్‌గా జెండా ఎగరేశానన్న ఆనందమే తప్ప.. ఎజెండా దగ్గర మాత్రం డిమ్కీ కొడుతూనే ఉన్నాడు మిస్టర్ జననాయగన్. శత్రువులు పెరిగి, దెబ్బమీద దెబ్బ కొట్టడంతో ఆయన కాలిక్యులేషన్లు ఎప్పటికప్పుడు మారిపోతూనే ఉన్నాయి. పోటీ తనకూ స్టాలిన్ అంకుల్‌కీ మధ్యనే ఉందని, మిగతా పార్టీలన్నీ కామెడీ పీస్‌లేనని పదేపదే చెబుతున్నారు విజయ్. కానీ, క్లయిమాక్స్ తర్వాత మిగలబోయే వన్‌అండ్ ఓన్లీ కామెడీ క్యారెక్టర్ నువ్వే అని రివర్స్‌లో కౌంటర్లు పడుతున్నాయి. ఇప్పటికీ తన గెలుపు సూత్రమేంటన్నది క్లియర్‌గా చెప్పలేకపోతున్నారు విజయ్. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో కంబైన్డ్‌గా కొట్లాటకు దిగి, ఆల్టర్‌నేటివ్ అండ్ ప్రోగ్రెసివ్ పాలిటిక్స్ తనతోనే సాధ్యమని చెబుతున్న నయా దళపతికి నిజంగానే అంత సీనుందా? 16 శాతానికి కాస్త అటూఇటూ ఓటుబ్యాంకున్నట్టు అంచనా వేసుకున్న టీవీకే ఒంటరిగా పోటీ చేస్తే ఫలితం ఎలా ఉండబోతోంది? వి ఫర్ విక్టరీ అంటున్న విజయ్ ఫ్యాక్టర్, ఈ ఎన్నికల్లో ఎంతమాత్రం?

40 ఏళ్ల కెరీర్‌లో 80కి పైగా సినిమాల్లో హీరోగా చేసి, దళపతిగా కటౌట్ సైజుల్ని పెంచుకున్న విజయ్‌కి.. కేవలం ఆరునెలల్లో మూడు సినిమాలు చూపించింది తమిళనాడు రాజకీయం. పార్టీ పెట్టిన మరుసటిరోజునుంచి షాకుల మీద షాకులు. దెబ్బతగిలేకొద్దీ రాటుదేలతానంటున్న విజయ్.. ఎప్పటికప్పుడు కుంగుబాటు తప్పడం లేదు.

41 మందికి పైగా మరణించి దాదాపు100 మందిని గాయపర్చిన కరూర్ ట్రాజెడీ విజయ్ పొలిటికల్ జర్నీలో పడ్డ ఫస్ట్ సడన్ బ్రేక్. ప్రాణాలు తీయడానికే పార్టీ పెట్టాడంటూ ఇష్యూను సెంటిమెంటల్‌గా మార్చి విజయ్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశాయి అపోజిషన్ పార్టీలు. విచారణ చేపట్టిన సీబీఐ విజయ్‌ని ఢిల్లీకి పిలిచి ఇంటరాగేట్ చేసింది.

కోట్ల ఖరీదైన కెరీర్‌ని గాలికొదిలి పబ్లిక్ లైఫ్‌లోకొచ్చానంటున్న హీరో విజయ్.. తన చిట్టచివరి సినిమాగా ప్రమోట్ చేసుకున్న జననాయగన్.. థియేటర్లలోకే రాలేదు. చట్టపరమైన చిక్కులతో మూలనబడింది. ఆ సినిమాతో జనంలో ఎమోషన్స్ వర్కవుట్ చేసుకుందామన్న ఆశలు అడియాసలే అయ్యాయి. విజయ్ పొలిటికల్ లైఫ్‌కి ఆక్సిజన్ లాంటి ఆయన ఫ్యాన్స్‌కి నిట్టూర్పులే మిగిలాయి.

విజయ్ వివాహేతర సంబంధం పుకారు కాదు పచ్చినిజం.. విజయ్ భార్య సంగీత చెంగల్పట్ కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలు చేయడం తమిళ రాజకీయాల్ని మరో ఇంట్రస్టింగ్ మలుపు తిప్పేశాయి. విజయ్ వ్యక్తిగతాన్ని సూటిగా టార్గెట్ చేసింది. మా ఆయన నాకొద్దు.. ఆయనకు వివాహేతర సంబంధం ఉంది అని ఓపెన్‌గా చెప్పేసిన సంగీత.. విజయ్ వ్యక్తిత్వాన్నే ప్రశ్నార్థకంగా మార్చేసింది. విజయ్ రాజకీయ ప్రత్యర్థులకు పెద్ద ఆయుధం దొరికినట్టయ్యింది. అప్పటికే ఓ సినీనటిలో విజయ్‌కు సంబంధం ఉందన్న అభియోగం.. ఆయన పర్సనల్ లైఫ్ మీద పెద్ద మచ్చ.

విడాకుల నోటీసు పూర్తిగా వ్యక్తిగత విషయం, స్పందించాల్సిన అవసరం లేదు అని తప్పించుకున్నప్పటికీ పార్టీ భవిష్యత్తును మాత్రం తీవ్రంగా ప్రభానితం చేసే ఛాన్సుంది. విజయ్ తీరుతో ఐదేళ్ల నుంచి మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఆయన విజయ్ వేధింపులు కొనసాగితే ఆ నటి పేరు బయటపెడుతానని స్వయానా భార్యే పంచాయతీ పెట్టడం విజయ్‌కి కొత్త తలనొప్పి. తమిళనాడు ప్రజల జీవితాలను బాగు చేస్తానంటున్న విజయ్ అంతకంటే ముందు సొంత కాపురాన్ని చక్కదిద్దుకోవాలంటూ సెటైర్లు పడుతున్నాయి. ఇలా దెబ్బమీద దెబ్బ కొట్టి పర్సనల్ లైఫ్‌ని, పబ్లిక్ లైఫ్‌ని, సినిమా లైఫ్‌ని.. టార్గెట్ చేసి విజయ్ పొలిటికల్ ఎంట్రీని సక్సెస్‌ఫుల్‌గా డ్యామేజ్ చెయ్యగలిగింది విజయ్ శత్రువర్గం.

సొంత జెండా ఎగరేసి, రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో కంబైన్డ్‌గా కొట్లాటకు దిగితే.. ఈ మాత్రం షాకులు ఉండే తీరతాయి. సైద్ధాంతికంగా బీజేపీని, రాజకీయంగా డీఎంకేని శత్రువులుగా ప్రకటించిన టీవీకే చీఫ్ విజయ్, ఆ రెండు పార్టీల నుంచి ప్రత్యక్షంగానో పరోక్షంగానో దాడిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి. అటు, ఒంటరి పోరుకే సైకొట్టిన ుఎఖ విజయ్ కోసం కూటమి కడదాం రా అంటూ కాంగ్రెస్ పార్టీ గాలం వేస్తోంది.

కరూర్ తొక్కిసలాటప్పుడే పార్టీ ఫ్యూచర్‌కి ఎండ్‌కార్డ్ పడిందని జోస్యాలు చెప్పారు. ఇప్పుడు భార్య విడాకులు కూడా చురకత్తుల్లా గుచ్చుకుంటున్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్. ఎన్నికలకు మరో నెలన్నర రోజులైనా గ్యాప్ లేదు. విజయ్ తేల్చుకోవాల్సిన సమస్యలు మాత్రం బోలెడన్ని. రాజకీయ దళపతికి సినిమా దళపతి ఎంతమేరకు పోటీనిస్తాడో చూడాలి మరి.

కామ్రేడ్ కంటెంట్‌తో కమల్‌హాసన్ పెట్టుకున్న పార్టీ డీఎంకేలో కలిసిపోయింది. రాజ్యసభ సీటుకి బేరం పెట్టి కాంప్రమైజ్ అయ్యారని ఆయనపై అభియోగం ఉంది. కెప్టెన్ విజయ్‌కాంత్ పెట్టిన డీఎండీకే పార్టీని కూడా స్టాలిన్ చేతుల్లో పెట్టేశారు ఆయన భార్య ప్రేమలతా విజయ్‌కాంత్. విజయ్‌తో కటీఫ్ కొట్టిన ఆయన భార్య సంగీతా సోమలింగం రేపటిరోజున ప్రచారంలో ఏ జెండా పట్టుకుంటారో తెలీదు. జయలలితకు, శశికళకు దగ్గర మనిషి టీటీవీ దినకరన్ బీజేపీ కూటమిలో చేరిపోయారు. నిన్నటిదాకా అమ్మ పాట పాడిన పన్నీర్ సెల్వం అన్నా అంటూ స్టాలిన్ చంకలో దూరిపోయారు. ఇలా, ఎవరికి వారే సొంత పైత్యాలతో ఫ్యూచర్లని వెతుక్కునేసరికి, తమిళనాట రాజకీయం కలగాపులగమైంది. దేశంలోకెల్లా ఎక్కువ పార్టీలున్న రాష్ట్రంగా తమిళనాడు పేరిట ఓ రికార్డే ఉంది. ఇప్పుడు చీలికలు, చేరికలతో ఆ రికార్డు మళ్లీ బద్దలౌతోంది.

ద్రవిడ మోడల్ 2.0 నినాదంతో డీఎంకే చీఫ్ స్టాలిన్ మరోసారి అధికారాన్ని కాపాడుకోవాలని తాపత్రయ పడుతున్నారు. స్థిరమైన పాలన, సంక్షేమ పథకాల అమలు తమతోనే సాధ్యమని చెప్పుకుంటున్నారు. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ర్హూూ పేరుతో తన కూటమిని కూడా బలంగా మేకోవర్ చేసుకుంటున్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్, కమ్యూనిస్టుల బలంతో టైటిల్ ఫేవరిట్‌గా ముందు వరుసలో ఉంది స్టాలిన్ పార్టీ.

నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అన్నాడీఎంకేను దగ్గరకు తీసుకుని, కూటమిని పునరుద్ధరించి, తమిళనాడు నుంచైనా సౌత్‌లో ఎంట్రీ ఇవ్వాలని తహతహలాడుతోంది బీజేపీ. మోదీ, అమిత్‌షా వరుస టూర్లేస్తూ, సమయం దొరికినప్పుడల్లా తమిళ్ సెంటిమెంట్‌ని టచ్ చేస్తున్నారు. అంతర్గతంగా చదరంగమూ ఆడుతోంది కమలం పార్టీ.

యూత్, మిడిల్ క్లాస్ ఓటును నమ్ముకుని హీరో విజయ్ పెట్టుకున్న టీవీకే పార్టీని ఆదిలో మట్టుబెట్టాలని రెండు అధికార పార్టీలూ శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. సంప్రదాయ ద్రవిడ పార్టీలకు సరైన ప్రత్యామ్నాయం తానేనని చెప్పుకోవడమే గాని, ఇంతవరకూ బలమైన కేడర్‌ని నిర్మించుకోలేక, సతమతమౌతున్నారు విజయ్. ఇలా ట్రయాంగిల్ ఫైట్ ఫిక్స్ అనుకుంటున్న తరుణంలో తగుదునమ్మా అంటూ తనూ ఓ పార్టీ జెండాను తెచ్చుకుంది వీకే శశికళ. అన్నాడీఎంకేలోకి మళ్లీ రావాలని, పార్టీని మళ్లీ చేతికి తీసుకోవాలని ఏడెనిమిదేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్న శశికళ, తను కూడా ఓ కొత్త దుకాణం తెరిచారు.

దేవర సామాజిక వర్గాన్ని ఒకే తాటిపైకి తీసుకొచ్చి పొలిటికల్ ఎడ్వాంటేజ్ పొందాలన్నది శశికళ ఐడియా. ప్రస్తుతానికైతే బ్యాక్‌డోర్ పాలిటిక్స్‌కే పరిమితం. జయలలిత హయాంలో కింగ్‌మేకర్‌గా ఆమెకు మాంచి పేరుంది కూడా. దక్షిణ తమిళనాడులోని ఐదు జిల్లాల్లో దేవర్ సామాజికవర్గం బలంగా ఉంది. ఇక్కడ శశికళ చక్రం తిప్పే అవకాశమైతే ఉంది. స్టాలిన్‌ని మళ్లీ పవర్లోకి రానివ్వనని ఛాలెంజ్ ఐతే చేశారు గాని, ఆమె పెట్టిన కొత్త పార్టీతో పరోక్షంగా అన్నాడీఎంకే-బీజేపీ కూటమికే నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

అన్నాడీఎంకే నుంచి పన్నీర్ సెల్వంను ఎట్రాక్ట్ చేయడం ద్వారా సౌత్ తమిళనాడులో ఉన్న 12 శాతం దేవర్ కులస్తులపై కన్నేసింది డీఎంకే. కానీ, శశికళ కొత్త పార్టీతో దేవర్ సామాజికవర్గంలో చీలిక రావడం పక్కా. అటు, పళనిస్వామిపైనే ఆశలు పెట్టుకున్న బీజేపీ ఆయన సామాజికవర్గం గౌండర్ ఓటుబ్యాంకును ప్రసన్నం చేసుకునే ఛాన్సుంది.

విజయ్‌ని ఒంటరి చేయాలన్న ఎత్తులు ఫలిస్తాయా? బీజేపీ ఎలక్షన్ ఇంజనీరింగ్ అన్నాడీఎంకేకి ఎడ్వాంటేజ్ ఔతుందా? విజయ్ వైవాహిక జీవితంపై పడ్డ మరకలు ఎంతమేరకు ప్రభావం చూపుతాయి? ఇప్పటివరకూ ఎటూ తేల్చని సూపర్‌స్టార్ రజనీకాంత్ ఫ్యాన్ ఫాలోయింగ్, విజయ్ సమకాలీనుడు అజిత్‌కున్న ఓటు బ్యాంకు.. ఎటువైపు మొగ్గు చూపుతుంది? ఇవన్నీ ఇప్పటికైతే అంతుబట్టని ప్రశ్నలు. కానీ, వీటన్నిటికీ మించి పార్టీలు పంచే ఉచిత తాయిలాలే ఫలితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసినా ఆశ్చర్యం లేదు. ఎందుకంటే, మగవాళ్లకు సైతం బస్సుల్లో ఫ్రీజర్నీ ప్రకటించి.. ఓటు మీద కర్చీఫ్ వేసుకుంది అన్నాడీఎంకే.

ప్రాంతీయ పార్టీల హవా పరిమితం కావడం, బీజేపీ బ్యాక్‌డోర్ పాలిటిక్స్‌తో యాక్టివ్ రోల్ ప్లేచేయడం, నాయకుల ఇష్టారీతిన పార్టీలు మారడం.. టోటల్‌గా 70 ఏళ్లలో ఎన్నడూ లేనంత ఆసక్తిగా మారాయి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు. ఇడ్లీ-సాంబార్ పాలిటిక్స్‌లో ఇది నయా లుక్.. నయా టేస్ట్.

# అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో 48 మంది ఇరాన్ నేతలు

ఆదివారం సంచలన ప్రకటన చేశారు. అమెరికాఉఇజ్రాయెల్ సంయుక్త సైనిక చర్యలో ఇరాన్‌కు చెందిన 48 మంది కీలక నేతలు హతమైనట్లు ఆయన తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశముందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాఉఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్‌కు చెందిన 48 మంది నేతలు హతమైనట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం ఖీశీ× చీవషంకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ ప్రకటన చేశారు. "పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. 47 సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్య ఇప్పుడు త్వరితగతిన ముందుకు సాగుతోంది. ఒక్క దాడిలోనే 48 మంది నేతలు తొలగిపోయారు. మేము సాధిస్తున్న విజయాన్ని ఎవరూ నమ్మలేరు," అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు ఫాక్స్ న్యూస్ వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వ్యాఖ్యలపై ఇరాన్ ప్రభుత్వం లేదా ఇతర అంతర్జాతీయ వర్గాల నుంచి అధికారిక స్పందన వెలువడలేదు. ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో భద్రతా పరిస్థితులపై, అంతర్జాతీయ దౌత్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశముంది. హెర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. హర్మూజ్ సమీపంలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడులు జరిగినట్లు సమాచారం. జలసంధి మూసివేతతో సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు నిలిచిపోయాయి. యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. బ్యారెల్ ధర 10 శాతం పెరిగి 80 డాలర్లకు చేరుకోగా, త్వరలోనే 100 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇరాన్ హెచ్చరికలతో ఆయిల్, గ్యాస్ రవాణాను పలు షిప్పింగ్ కంపెనీలు తాత్కాలికంగా నిలిపివేశాయి. ప్రపంచ మార్కెట్లపై దీనికి ప్రభావం పడే అవకాశం ఉంది. అరేబియా సముద్రంలో ఒమన్-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి హర్మూజ్. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. మన దేశం దిగుమతి చేసుకొనే ఎల్ఎన్‌జీలో సగానికిపైగా ఈ మార్గం నుంచే రావాల్సి ఉంటుంది. హర్మూజ్ మీదుగానే రావాల్సి ఉంది. ఇక రోజువారీ 55లక్షల పీపాల చమురును భారత్ ఈ మార్గం నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇది భారత చమురు అవసరాల్లో 40%శాతానికి సమానం. హర్మూజ్‌లో ఇబ్బందులతో ప్రపంచ చమురు మార్కెట్లపై భారీ ఎఫెక్ట్ పడుతోంది..పశ్చిమాసియాలో అగ్గిపుల్ల గీసి యుద్ధాన్ని రాజేసిన అమెరికా.. అంతకంతకూ రెచ్చిపోతోంది. ఇజ్రాయెల్‌తో పాటు మిత్రదేశాలతో కలిసి ఇరాన్‌పై విరుచుకుపడుతూనే ఉంది. ముఖ్యంగా ఇరాన్ డ్రోన్లు ఉన్న స్థావరాలు, కీలక మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని టార్గెట్ చేసినట్టు అమెరికా బహిరంగంగానే చెప్పుకుంటోంది. కొన్ని మిసైల్స్ అరబ్ దేశాల్లోని జనావాస ప్రాంతాల్లో పడటంతో అక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని క్షణంక్షణం భయభయంగా బతుకుతున్నారు.

సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కోల్పోయిన ఇరాన్ కూడా అహం దెబ్బతిని పెద్దన్నపై తిరగబడింది. ఇంతకింతా బదులు తీర్చుకుంటామంటోంది. ఇజ్రాయెల్, అమెరికా ఎయిర్‌బేస్‌లపై ప్రతిదాడులకు భారీస్థాయిలో ప్లాన్ చేస్తోంది ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్. ఏ క్షణంలోనైనా భీకరమైన ఎటాక్ కంపల్సరీ అని సైగ చేస్తోంది. ఇజ్రాయెల్‌లోని టెల్‌నోఫ్ ఎయిర్‌బేస్, ఇజ్రాయెల్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ హాకిర్యాను పేల్చివేయుడు పక్కా అంటోంది.

అటు, చైనా శాటిలైట్ల సాయంతో పశ్చిమాసియాలోని 27 అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. ఇరాక్‌లోని ఇర్బిల్ ఎయిర్‌పోర్ట్‌ను ఎటాక్ చేయడంతో భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ నుంచి ప్రయాణీకులను బైటికి పంపించారు. అటు, బహ్రెయిన్‌లోని యూఎస్ ఎయిర్‌బేస్‌లపై మిసైల్ ఎటాక్స్ జరగడంతో, అక్కడికి దగ్గరలో ఉండే తెలుగువాళ్లు హడలిపోతున్నారు. ఆదుకోవాలంటూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఖూజుపై కూడా దాడులు కొనసాగిస్తోంది ఇరాన్. షార్జాలోని అతి పెద్ద షాపింగ్ మాల్ ధ్వంసమైంది. మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. షాపింగ్‌మాల్‌లో కొందరు చిక్కుకున్నట్టు తెలుస్తోంది.

ఇరాన్‌పై ఖూ, ఇజ్రాయెల్ దాడులను ప్రపంచదేశాలన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఖమేనీని హత్య చేయడం నైతికత కాదని, ఐక్యరాజ్యసమితి సూత్రాలను తుంగలో తొక్కడమేనని ఆక్షేపించింది చైనా. ప్రపంచ శాంతి కోసం సైనిక కార్యాకలాపాలను తక్షణమే నిలిపివేసి, చర్చలు జరపాలని పిలుపునిస్తున్నాయి చైనా, రష్యా దేశాలు.



## ఖమేనీ మరణంతో పాకిస్తాన్‌లో చెలరేగిన హింస.. అమెరికా కాన్సులేట్ దగ్ధం, 9మంది మృతి!



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం తర్వాత పాకిస్తాన్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. కరాచీలోని అమెరికా కాన్సులేట్‌పై ఒక గుంపు దాడి చేసింది. ఖమేనీ మరణం, ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ కరాచీ వీధుల్లోకి పెద్ద సంఖ్యలో నిరసనకారులు దూసుకువచ్చారు. మైకోలాచి రోడ్డులోని అమెరికా రాయబార కార్యాలయంపై నిరసనకారులు దాడి చేశారు. రాయబార కార్యాలయం ప్రవేశద్వారం ధ్వంసం చేసి, గార్డ్‌హౌస్‌కు నిప్పంటించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు రాయబార కార్యాలయం వెలుపల భారీగా పొగ కమ్ముకుంది. సుప్రీం లీడర్ మరణం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో నిరసనలకు దారితీసింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాక్ ఉ భారతదేశంలో ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇరాక్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై కూడా దాడి జరిగింది. ఇరాక్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ధ్వంసం చేయడానికి ఉపయోగించిన యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిరసనకారులు రాయబార కార్యాలయాన్ని ధ్వంసం చేయడానికి యంత్రాలతో వచ్చారు.

ఇరాన్ పై దాడి తర్వాత పాకిస్తాన్, ఇరాక్‌లలో హింసాత్మక నిరసనలు చెలరేగడంతో, కరాచీతో సహా పాకిస్తాన్ అంతటా ఉన్న తన పౌరులకు అమెరికా మిషన్ భద్రతా హెచ్చరిక జారీ చేసింది. మార్చి 1న జరిగే అన్ని సాధారణ, అత్యవసర నియామకాలను రద్దు చేశారు. ఇరాన్ కు మద్దతుగా ప్రదర్శన చేస్తున్న ఒక జనసమూహం కరాచీలోని అమెరికన్ కాన్సులేట్ ప్రవేశ ద్వారంపై దాడి చేసి నిప్పంటించింది. దీని తరువాత పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో అనేక మంది గాయపడ్డారు. కాల్పులు జరిగినట్లు కూడా వార్తలు వెలువడ్డాయి. పాకిస్తాన్ భద్రతా దళాలు, పోలీసులు జనాన్ని చెదరగొట్టడానికి టియర్ గ్యాస్ షెల్స్, లాఠీచార్జ్ ప్రయోగించారు. రాయబార కార్యాలయాన్ని రక్షించడానికి భద్రతా దళాలు కాల్పులకు పాల్పడ్డాయని తెలుస్తోంది.

పాకిస్తాన్ సైన్యం, స్థానిక భద్రతా దళాలు అల్లర్లను అదుపు చేయడానికి కాల్పులు జరిపాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ధృవీకరించని కథనాల ప్రకారం, ఇప్పటివరకు తొమ్మిది మంది నిరసనకారులు మరణించారు. ముగ్గురు అమెరికా రాయబార కార్యాలయ సిబ్బంది ఈ గందరగోళంలో గాయపడ్డారు. మరోవైపు, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ నిరసనకారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాకిస్తాన్‌తో పాటు, నిరసనకారులు ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయం వైపు కూడా భారీ ర్యాలీ చేయడానికి ప్రయత్నించారు. మధ్యప్రాచ్యం, దక్షిణాసియాలోని ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో అమెరికా వ్యతిరేకత కనిపిస్తోంది.

## ఇరాన్ దాడులతో భయంతో వణుకుతున్న గల్ఫ్ బాధిత కుటుంబాలు.. క్షేమ సమాచారం ఆరా..!



ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉపాధి కోసం ఎడారి దేశాల్లో బతుకుతున్నారు. జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. అయితే ఇరాన్ దేశం యూఏఈ తోపాటు ఇతర దేశాల పైన బాంబుల వర్షం కురిపిస్తుంది. దీంతో గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మన వారు బిక్కుబిక్కుమని జీవిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉపాధి కోసం ఎడారి దేశాల్లో బతుకుతున్నారు. జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. అయితే ఇరాన్ దేశం యూఏఈ తోపాటు ఇతర దేశాల పైన బాంబుల వర్షం కురిపిస్తుంది. దీంతో గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మన వారు బిక్కుబిక్కుమని జీవిస్తున్నారు. ఇప్పటికే మిస్సైల్ దాడిలో పాకిస్తాన్ జాతీయుడు మరణించినట్లు అక్కడి ప్రభుత్వం ధృవీకరించింది. ఈ క్రమంలో తెలంగాణ పల్లెల నుంచి వలస వెళ్ళిన వారి కుటుంబాల్లో ఆందోళన మొదలైంది. పలువురు ఫోన్ చేసి క్షేమ సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. ఈ రెండు మూడు రోజులు బయటికి రావద్దని సూచిస్తున్నారు. అక్కడి ప్రభుత్వం కూడా బయటకు రాకుండా ఆదేశాలు జారీ చేసింది. తాము క్షేమంగా ఉన్నామని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నారు. తమకు ఏం ఇబ్బంది లేదని చెబుతున్నారు. అయినప్పటికీ ఇరాన్ దాడులు మరింత ఉధృతం చేయడంతో ఏం జరుగుతుందని భయం భయంగా గడుపుతున్నారు వలస జీవులు. అదేవిధంగా బాధిత కుటుంబాలు కూడా వణికిపోతున్నాయి. ఇప్పటికే పలు విమానాశ్రయాలను క్లోజ్ చేయడంతో రావడానికి వీలు లేకుండా పోయింది. ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని భారత ప్రభుత్వం కూడా బాధితులకు భరోసా ఇస్తుంది. మరో వారం రోజుల పాటు కూడా ఇదే పరిస్థితి ఉంటుందని చర్చ సాగుతుంది. దీంతో గల్ఫ్ దేశాలు ఉంటున్న ఉమ్మడి జిల్లా వాసులు మరింత భయపడే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు వివిధ రకాల సెల్ఫీ వీడియోలు విడుదల చేస్తున్నారు. తమకు ఎలాంటి ప్రమాదం లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అయితే దూసుకువస్తున్న మిస్సైల్స్‌తో ఎలాంటి ప్రమాదం జరుగుతుందని ఆందోళన కనబడుతుంది. ఇప్పటికే చాలామంది బయటకు వెళ్లడం మానేశారు. అంతేకాకుండా కావలసిన నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసుకున్నారు. యుద్ధం ముగిసిన తర్వాతనే బయటికి వస్తామని కుటుంబ సభ్యులకు చెబుతున్నారు. మొత్తానికి ఎప్పుడు ప్రశాంతంగా ఉండే గల్ఫ్ దేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో మనవారు మరింత ఆందోళన గురవుతున్నారు..

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# వ్యాపారం

## హర్మూజ్ జలసంధి మూసివేత.. నిలిచిపోయిన 150 ఆయిల్ ట్యాంకర్లు.. అయిల్ కష్టాలు తప్పవా..?



ఇరాన్‌పై ఇజ్రాయెల్ - అమెరికా సైనిక దాడుల తరువాత, హోర్మూజ్ జలసంధి ద్వారా నౌకా రవాణా మూసివేశారు. ఇరాన్ దక్షిణ సరిహద్దులో ఉన్న హోర్మూజ్ జలసంధి పెర్షియన్ గల్ఫ్‌ను ఒమన్ గల్ఫ్, అరేబియా సముద్రంతో కలుపుతుంది. రవాణా నిలిచిపోవడంతో హెర్మూజ్ జలసంధి సమీపంలో 150 క్రూడాయిల్ ట్యాంకర్లు ఆగిపోయాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఉ అమెరికా సైనిక దాడుల తరువాత, హోర్మూజ్ జలసంధి ద్వారా నౌకా రవాణా మూసివేశారు. ఇరాన్ దక్షిణ సరిహద్దులో ఉన్న హోర్మూజ్ జలసంధి పెర్షియన్ గల్ఫ్‌ను ఒమన్ గల్ఫ్, అరేబియా సముద్రంతో కలుపుతుంది. రవాణా నిలిచిపోవడంతో హెర్మూజ్ జలసంధి సమీపంలో 150 క్రూడాయిల్ ట్యాంకర్లు ఆగిపోయాయి. అయితే నిలిచిన ట్యాంకర్లపై ఇరాన్ దాడులకు తెగబడినట్లు తెలుస్తోంది. హర్మూజ్ సమీపంలో 3 ఆయిల్ ట్యాంకర్లపై దాడులు చేసినట్లు సమాచారం. ఈ ప్రాంతంలోని చాలా నౌకలు యు-టర్న్‌లు తీసుకున్నాయని, ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారని, ఒమన్ గల్ఫ్‌లో లంగరు వేసినట్లు తెలుస్తోంది. దీంతో సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్ దేశాలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. ఎందుకంటే వాటి సముద్రమార్గ ముడి చమురు, లిక్విడ్ సహజ వాయువు ఎగుమతులు ఎక్కువగా హోర్మూజ్ జలసంధి గుండా వెళతాయి. మరోవైపు యుద్ధం కారణంగా క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగుతున్నాయి. బ్యారెల్ ధర 10శాతం పెరిగి, 80 డాలర్లకు చేరుకుంది. బ్యారెల్ ధర 100 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని నిపుణుల అంచనా వేస్తున్నారు. కాగా, ఇరాన్ హెచ్చరికలతో ఆయిల్, గ్యాస్ రవాణాను షిప్పింగ్ కంపెనీలు, వ్యాపారులు పూర్తిగా ఆపేశారు.
అరేబియా సముద్రంలో ఒమన్-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి హర్మూజ్. ఇందులో ఓ చోట అత్యంత ఇరుకుగా.. కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్‌ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. హర్మూజ్ జలసంధి మూసివేస్తే భారత్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది. మన దేశం దిగుమతి చేసుకునే ఎల్‌ఎన్‌జీలో సగానికిపైగా ఈ మార్గం నుంచే రావాల్సి ఉంటుంది. హర్మ్యూజ్ మీదుగానే వస్తుంది. ఇక రోజువారీ 55 లక్షల పీపాల చమురును భారత్ ఈ మార్గం నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇది భారత చమురు అవసరాల్లో 40 శాతానికి సమానం

## వార్ ఎఫెక్ట్.. ఇండియాలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయా? అసలు నిజం ఇదే!



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో హోర్మూజ్ జలసంధి మూసివేత వార్తలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కలవరపెడుతున్నాయి. అయితే భారతదేశానికి తక్షణ చమురు సరఫరా అంతరాయం వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో కనీసం 10 రోజుల ముడి చమురు నిల్వలు, అదనంగా 5ఉ7 రోజుల ఇంధన నిల్వలు సిద్ధంగా ఉన్నాయని వారు తెలిపారు.
అమెరికాఉఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్మూజ్ జలసంధి మూసివేసినట్లు తెలిపినప్పటికీ, దీర్ఘకాలికంగా అది కొనసాగుతుందనే సూచనలు లేవని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదో వంతు ఈ కీలక మార్గం ద్వారానే రవాణా అవుతుంది. భారతదేశం తన ముడి చమురులో సుమారు 88 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. రోజుకు సుమారు 2.5ఉ2.7 మిలియన్ బ్యారెళ్లు, అంటే దాదాపు 50 శాతం దిగుమతులు హోర్మూజ్ మార్గం ద్వారానే వస్తున్నాయి. ఇవి ప్రధానంగా ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ వంటి దేశాల నుంచి వస్తాయి. అదేవిధంగా దేశ ూచీ+ దిగుమతుల్లో సుమారు 60 శాతం, ూా+ దిగుమతుల దాదాపు మొత్తం హోర్మూజ్ మార్గంపై ఆధారపడినవే కావడంతో, దీర్ఘకాలిక మూసివేత జరిగితే ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు అంగీకరిస్తున్నారు.
ఇప్పటికే బ్రెంట్ క్రూడ్ ధరలు ఏడు నెలల గరిష్టానికి చేరుకుని బ్యారెల్‌కు సుమారు 73 డాలర్ల వద్ద ముగిశాయి. సరఫరా అంతరాయం తీవ్రత పెరిగితే ధరలు 80 డాలర్ల వైపు కదిలే అవకాశం ఉందని ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలపై పరోక్ష ఒత్తిడి ఏర్పడవచ్చు. అధికారుల ప్రకారం అవసరమైతే భారత్ దిగుమతులను మళ్లించే సామర్థ్యం కలిగి ఉంది. రష్యా, ఆఫ్రికా, వెనిజులా, బ్రెజిల్ వంటి ప్రత్యామ్నాయ సరఫరాదారుల నుంచి కొనుగోళ్లు పెంచే అవకాశం ఉంది. అదనంగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు కూడా ఒక వారం అవసరాలను తీర్చగలవు. అయితే ఒక సవాలు మాత్రం ఉంది మధ్యప్రాచ్యం నుంచి చమురు రావడానికి సుమారు 5 రోజులు పడితే, రష్యా నుంచి రవాణాకు కనీసం ఒక నెల సమయం పడుతుంది. కాబట్టి ముందస్తు ప్రణాళిక కీలకం అని అధికారులు చెబుతున్నారు.

# క్రీడలు

## ఈడెన్‌లో సిక్సర్ల సునామీ.. పాక్ ప్లేయర్ భారీ రికార్డ్ బ్రేక్ చేసిన డేంజరస్ బ్యాటర్.. ఎవరంటే?



ఈడెన్‌లో సిక్సర్ల సునామీ.. పాక్ ప్లేయర్ భారీ రికార్డ్ బ్రేక్ చేసిన డేంజరస్ బ్యాటర్.. ఎవరంటే?
ు20 ఔశీతీశ్రీస జబజూ 2026 ూఱ×వం ూఱర: వెస్టిండీస్ డేంజరస్ బ్యాటర్ షిమ్రాన్ హిట్ మేయర్ ఈడెన్‌లో భారీ రికార్డ్ బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌కు ముందు వరకు పాకిస్తాన్ ప్లేయర్ ఈ లిస్ట్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. కానీ, షిమ్రాన్ కేవలం 2 షాట్‌లతో ఈ స్పెషల్ రికార్డ్ బ్రేక్ చేశాడు.
ఈడెన్‌లో సిక్సర్ల సునామీ.. పాక్ ప్లేయర్ భారీ రికార్డ్ టీ20 వరల్డ్ కప్ 2026లో వెస్టిండీస్ తరపున అత్యుత్తమ బ్యాటర్‌గా నిలుస్తున్న షిమ్రోన్ హిట్‌మైర్ మరో ఘనత సాధించాడు. భారత్‌తో జరిగిన వర్చువల్ నాకౌట్ మ్యాచ్‌లో ఈ ఎడమచేతి బ్యాటర్ పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ రికార్డును అధిగమించాడు.
హిట్‌మైర్ ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా కొత్త రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డుకు కావాల్సిన రెండు సిక్స్‌లను స్టైలిష్‌గా పూర్తి చేశాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో భారీ సిక్స్ కొట్టి ఫర్హాన్‌ను దాటేశాడు. ప్రస్తుతం హిట్‌మైర్ ఖాతాలో 19 సిక్స్‌లు ఉన్నాయి. అంతకుముందు 2026 ఎడిషన్‌లోనే సాహిబ్జాదా ఫర్హాన్ 18 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు.
ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు (టీ20 వరల్డ్ కప్)..
19 ఉ షిమ్రోన్ హిట్‌మైర్ (వెస్టిండీస్) ఉ 2026లి
18 ఉ సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్) ఉ 2026
17 ఉ నికోలస్ పూరన్ (వెస్టిండీస్) ఉ 2024
16 ఉ క్రిస్ గేల్ (వెస్టిండీస్) ఉ 2012
16 ఉ రహ్మానుల్లా గుర్బాజ్ (అఫ్గానిస్తాన్) ఉ 2024
హిట్‌మైర్ ఈ టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. అతని పవర్ హిట్టింగ్ వెస్టిండీస్ విజయాలకు కీలకంగా మారింది. ఈ రికార్డుతో హిట్‌మైర్ టీ20 వరల్డ్ కప్ చరిత్రలో మరో మైలురాయిని అందుకున్నాడు.

## వరల్డ్ కప్ సెమీస్ కు దూసుకెళ్లిన భారత్



ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్‌లోకి అడుగుపెట్టింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈరోజు వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 196 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, సంజు శాంసన్ అద్భుత పోరాటంతో మరో 4 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో భారత్ మార్చి 5న ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో సెమీఫైనల్‌లో తలపడనుంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు షై హోప్ (32), రోస్టన్ చేజ్ (40) శుభారంభం అందించగా, చివర్లో రోవ్‌మన్ పావెల్ (19 బంతుల్లో 34 నాటౌట్), జేసన్ హోల్డర్ (22 బంతుల్లో 37 నాటౌట్) భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు అజేయంగా 76 పరుగులు జోడించడంతో విండీస్ భారీ స్కోరు సాధించగలిగింది. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 36 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి చెరో వికెట్ దక్కించుకున్నారు.
అనంతరం 196 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ ఆరంభంలోనే తడబడింది. అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. అయితే వన్ డౌన్‌లో వచ్చిన సంజు శాంసన్ విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. వికెట్లు పడుతున్నా.. ఒకవైపు వికెట్ కాపాడుకుంటూనే, మరోవైపు బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. సూర్యకుమార్ యాదవ్ (18), తిలక్ వర్మ (27), హార్దిక్ పాండ్యా (17)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ముఖ్యంగా సూర్యతో కలిసి 58 పరుగులు, తిలక్‌తో కలిసి 42 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు.
చివరి వరకు క్రీజులో నిలిచిన శాంసన్ 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్లతో 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇన్నింగ్స్ 19.2వ ఓవర్‌లో మిడ్-ఆన్ మీదుగా శాంసన్ కొట్టిన భారీ షాట్‌తో భారత్ విజయ తీరాలకు చేరింది. గెలిచిన వెంటనే మైదానంలో మోకాళ్లపై కూలబడి, ఆకాశం వైపు చూస్తూ దేవుడికి కృతజ్ఞతలు తెలిపాడు. సెంచరీకి కేవలం 3 పరుగుల దూరంలో నిలిచినప్పటికీ, జట్టును సెమీస్‌కు చేర్చానన్న ఆనందం అతనిలో కనిపించింది. చివర్లో శివమ్ దూబే (8 నాటౌట్) శాంసన్‌కు సహకరించాడు. ఈ విజయంతో గ్రూప్-1 నుంచి భారత్ దర్జాగా సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది.

# కొత్త జంటకు 20 వరకే టైమిచ్చారా?



విజయ్ దేవరకొండ-రష్మికా మందన్నా ఇటీవలే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ఉదంపూర్ లో వివాహం ఎంతో వైభవంగా జరిగింది. మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ జరగనుంది. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ సెలబ్రిటీలంతా హాజరవుతారు. ఈ కార్యక్రమంతో వివాహ క్రతువు పూర్తయినట్లే. అటుపై నవదం పతులు హానీమూన్ కోసం విదేశాలకు చెక్కేయనున్నారు. ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో దుబాయ్ లాంటి దేశాలకు వెళ్లే అవకాశం లేదు. తమకిష్టమైన జపాన్ లేదా మాల్దీవులకు వెళ్లే అవకాశం ఉంది.అయితే నవ దంపతులు ఏం చేసినా మార్చి 20 లోగా పూర్తి చేసుకోవాలి.
ఎందుకంటే -రణబాలి- షూటింగ్ తిరిగి మార్చి 20 నుంచి ప్రారంభం కానుంది. విజయ్ -రష్మిక ల పెళ్లి కారణంగానే తాత్కాలికంగా షూటింగ్ కి బ్రేక్ ఇచ్చారు. విజయ్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నా? మేజర్ పార్ట్ అంతా విజయ్-రష్మికలుంటేనే పూర్తవుతుంది. మార్చి 20 నుంచి విజయ్-రష్మికలు హాజరైతే వారిపైనే షూటింగ్ మొదలవుతుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లను దర్శకుడు రాహుల్ సంకృత్యన్ సిద్ధం చేస్తున్నాడు. ఇదీ భారీ షెడ్యూల్ అని సమాచారం.
సినిమాకు సంబంధించిన కీలకమైన యాక్షన్ అండ్ ఎమోషన్ సన్నివేశాలు ఇందులో షూట్ చేయనున్నారుట. ఎట్టి పరిస్థితుల్లో సమ్మర్ ముగిసేలోపు షూటింగ్ పూర్తి చేయాలని రాహుల్ ప్లాన్. వేసవి కారణంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆ సమయంలో షూటింగ్ హైదరాబాద్ లో కాకుండా శీతల ప్రాంతంలో ప్లాన్ చేస్తున్నారుట. భారత్ లోనే చల్లగా ఉండే ప్రదేశాల్లో ప్రత్యేకమైన సెట్లు వేసి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధమవుతుంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో సాగే కథ కావడంతో సెట్లు డిమాండ్ చేస్తున్నాయి. షూటింగ్ చాలా భాగం సెట్స్ లోనే చేస్తున్నారు.
ఇంత వరరకూ టీమ్ విదేశాల్లో షూటింగ్ చేసింది లేదు. అలాగే విజయ్ ఈ సినిమాతో పాటు రౌడీ జనార్దన్ షూటింగ్ కూడా అంతే వేగంగా పూర్తి చేయాలి. ఈ సినిమా కంటే ముందే ఆ సినిమా షూటింగ్ పూర్తిచేసుకుని బయటకు రావాలి. రష్మిక కూడా చాలా సినిమా షూటింగ్ లు పూర్తి చేయాలి. -రణబాలి- తో పాటు ఆమె ప్రధాన పాత్రలో -మైసా- తెరకెక్కుతోంది. అలాగే బాలీవుడ్ లో -కాక్ టెయిల్ 2- లోనూ నటిస్తోంది. ఇంకొన్ని కొత్త కమిట్ మెంట్లు ఉన్నాయి.

# వరుణ్ 'మట్కా'.. నోరా ఫతేహీ ఛార్జ్ ఎంతంటే?



# ఆ మూవీని మిస్ చేసుకోవటం మిల్కీ బ్యూటీకి ఇప్పటికీ బాధేనట



క్యాలెండర్లో ఏళ్లు గడిచిపోతున్నా.. తరగని గ్లామర్ తో ప్రేక్షకులను గిలిగింతలు పెట్టే అందం మిల్కీ బ్యూటీ సొంతం. వెండితెర మీద పద్ధతిగా ఉండే ఈ అమ్మడు.. ఈ మధ్యన ఓటీటీలో చెలరేగిపోవటం.. పర్సనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలు వార్తలు రావటంతో ఇంతకాలం తెలిసిన తమన్నా సరికొత్తగా మారింది అందరికి. తాజాగా యూ నువు కావాలయ్యా పాటతో సోషల్ మీడియాను ఊపేస్తున్న తమన్నా.. చిన్నప్పటి నుంచి ఫ్యాన్ అయిన రజనీకాంత్ తో కలిసి స్టెప్పులేసే అవకాశాన్ని ఇన్నాళ్లకు సొంతం చేసుకుంది. ఓ మై గాడ్! తన సినిమా తానే చూడలేని ధైన్యం!!
రజనీకాంత్ సినిమాల్ని చూస్తూ పెరిగిన తనకు.. ఆయనతో సినిమాలు చేయాలని అనుకున్నా ఇప్పటివరకు సాధ్యం కాలేదన్న వెలితి ఉండేదని చెప్పేది. కనీసం ఆయన్ను కలిసి కాసేపు మాట్లాడితే చాలు అనుకున్న పరిస్థితులు ఎన్నో ఉన్నప్పటికీ.. అదీ సాధ్యం కాలేదని చెప్పిన ఆమె.. ఇప్పుడు మాత్రం ఫుల్ హ్యాపీ. ఎందుకంటే.. జైలర్ మూవీలో ఆయనతో కలిసి పని చేసే ఛాన్స్ రావటం.. కలిసి స్టెప్పులు వేసే లక్ ను తాను సొంతం చేసుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది మిల్కీ బ్యూటీ.
%ూశ్రీంశీ =ఘుం% - చిరు కోసం ఆయన బరిలోకి దిగాల్సిందే..
అయితే.. తన కెరీర్ లో తీసుకున్న నిర్ణయాల్లో ఒక్క విషయంలో మాత్రం తాను ఎప్పుడూ బాధ పడతానని చెబుతున్న ఆమె.. ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చారు. 'మిస్టర్ పర్ ఫెక్ట్ సినిమా చూసిన ప్రతిసారీ బాధ పడతాను. ఎందుకంటే.. ఆ సినిమా నాకు బాగా నచ్చింది. హీరోయిన్ గా నాకే మొదట అవకాశం ఇచ్చారు. అప్పట్లో చేతినిండా సినిమాలు ఉండటంతో ఓకే చెప్పలేకపోయా. సినిమా చూసిన తర్వాత మాత్రం ఏదోలా టైం కుదుర్చుకొని ఉంటే బాగుండేదనిపిస్తుంది. అందుకే ఆ సినిమా మిస్ అయ్యానన్న బాధ ఎప్పటికి ఉండిపోతుంది' అని చెప్పుకొచ్చింది. అనుక్షణం ఉత్కంఠ రేపే నావెల్స్ అంటే ఇష్టమని.. వాటిని చదవటం మొదలు పెడితే పూర్తి అయ్యే వరకు వదలకుండా ఉండటం అలవాటని.. ఇప్పుడు ఆ స్థానాన్ని వెబ్ సిరీస్ లు భర్తీ చేస్తున్నాయని.. అలాంటి వెబ్ సిరీస్ లను తాను చూస్తున్నట్లు చెప్పింది. తన తండ్రికి జ్యుయెలరీ షాపులు ఉన్నా.. వాటిని వేసుకోవటం ఇష్టం ఉండదన్న తమన్నా.. యాడ్స్ కోసం మాత్రం రకరకాల జ్యువెలరీని వేసుకోక తప్పట్లేదంటూ నవ్వేస్తారు.

మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా 'పలాస' ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే.
పీరియాడిక్ డ్రామాగా రానున్న ఈ చిత్రం మట్కా పేరుతో ఇది రూపొందనుంది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ యాక్టర్, డ్యాన్సర్ నోరా ఫతేహి కూడా నటిస్తోందని ఈ మధ్య వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇది నిజమే. ఈ చిత్రంలో ఆమె నటిస్తోంది. సినిమాలోని ఓ ప్రత్యేక పాత్రలో నోరా నటించనుందట. అలాగే ఓ స్పెషల్ సాంగ్లో ఆమె కనిపించనుందట. తాజాగా ఈ పాట కోసం ఆమె ఎంత మొత్తంలో తీసుకుంటుందో వివరాలు బయటకు వచ్చాయి. ఈ సాంగ్ కోసం ఆమె ఏకంగా రూ.30లక్షలు రెమ్యునరేషన్ తీసుకోబోతుందని తెలిసింది. ప్రస్తుతం ఈ విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఇంకా ఈ సినిమాలో హీరోయిన్గా మీనాక్షి చౌదరి పేరు కూడా వినిపిస్తోంది. ఆ మూవీని మిస్ చేసుకోవటం మిల్కీ బ్యూటీకి ఇప్పటికీ బాధేనట ఇకపోతే ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బెల్లీ డ్యాన్స్కు ఈమె స్పెషాలిటీ. గతంలోనూ ఈమె పలు తెలుగు చిత్రాల్లో తన డ్యాన్స్తో ఆకట్టుకుంది. టెంపర్, కిక్ 2, షేర్, లోఫర్, బాహుబలి వంటి చిత్రాల్లో నటించింది. అయితే ఇందులో లోఫర్ వరుణ్ తేజ్ సినిమానే. ఇందులో నోరా ఫతేహి నొక్కే దోచేయ్ అనే స్పెషల్ సాంగ్లో చిందులేసింది. ఇప్పుడు మట్కా కోసం రెండో సారి వరుణ్తేజ్తో కలిసి కనిపించబోతుంది. ఇంకా నోరాఫతేహి.. దర్శకుడు క్రిష్.. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'హరిహర వీరమల్లు' సినిమాలోనూ నటిస్తోంది. ఈ చిత్రంలో నోరా మహారాణి పాత్రలో కనిపించనుందట. ఔరంగా జేబు చెల్లెలు పాత్రలో ఆమె కనిపించనుందని తెలిసింది. మొదట ఆ పాత్ర కోసం జాక్వెలిన్ ఫెర్నాండెజ్ను తీసుకోగా అనుకోని కారణాల వల్ల.. ఆమె స్థానంలో నోరాను తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ పాత్రకు ఆమె స్నేహితురాలిగా నటించనుంది. ప్రస్తుతం నోరా.. వరుణ్ తేజ్ మట్కాకో పాటు 100 పర్సెంట్, మడ్గాన్ ఎక్స్ప్రెస్, డ్యాన్సింగ్ డ్యాడ్ చిత్రాల్లోనూ నటిస్తోంది. వెబ్సిరీస్ టెలివిజన్ రియాలిటీ షోస్లోనూ కనిపిస్తోంది. ప్రస్తుతం 'హిప్ హాప్ ఇండియా' సీజన్ 1కు జడ్జిగా వ్యవహరిస్తోంది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.